కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 24, జూన్ 2025 | 16 పేజీలు



16లో

## మాధకద్రవ్యాలను నిర్మూలించేది నేటి తరం విద్యార్థులే



# ఆపరేషన్ కగార్

మవోయిస్టుల ఎరివేత కొనసాగుతుంది

వర్షకాలంలో సైతం కుంబింగ్

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా..

2లో..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: దేశ అంతర్గత భద్రతకు ఏళ్ల తరబడి ముప్పు వాటిల్లుతుండడంతో, బయటి దేశాల సమస్యకంటే దేశంలోని అంతర్గత విప్లవ గ్రూపులు అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని అలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దేశంలో స్థానంలేదని, "ఆపరేషన్ కగార్" ఎప్పటిలాగే యధావిధిగా కొనసాగుతుందని సోమవారం చత్తీస్‌ఘడ్ రాజదాని నవరాయ్ పూర్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా స్పష్టం చేసారు.















## మాధకద్రవ్యాల వినియోగం చట్టరీత్యా నేరం

◉గాంజా నివారణ కు ప్రతి కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీ

◉మెటుపల్లి సి.ఐ అనిల్ కుమార్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:




మాధకద్రవ్యాల వినియోగం చట్టరీత్యా నేరమని,యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మెటుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆప్ పోలీస్ అనిల్ కుమార్ అన్నారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కలశాలలో సిఐ అనిల్ కుమార్,ఎస్ఐ కిరణ్ కుమార్ ల ఆధ్వర్యంలో సోమవారం డ్రగ్స్ ,క్రైమ్,ర్యాగింగ్, సైబర్ అబ్యుజ్ అండ్ మిశ్యుజ్ అనే అంశాల పై విద్యార్థులకు అవగాహణ కార్యక్రమ నిర్వహించారు.ఈసందర్భంగా సిఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ..యువత,విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచి లక్ష యంతో చదువుకొని ఉన్నత శిఖరాలను సాధించాలన్నారు.మత్తు పదార్థాలకు మానసికగా బానిస కావడం ద్వారా అనుకోకుండా నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందని,అందువల్ల ఎలాంటి ఉద్యోగం కూడా రాదని,కావున డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సత్రవర్తనతో ఉన్నత లక్ష్యాల ను సాధించింది ధైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు.ప్రస్తుత ఆధునిక సాంకేతిక యుగంలో యువత పోటీ తత్వంతో ఉండాలని చెడు అలవాట్లు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్,వాట్స్ అప్,ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని,ఫోటోలు,వీడియోలను పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులు పట్టుదలతో ఉన్నత స్థాయి అధిరోహించాలని,ఆ క్రమంలో తప్పుదారులు పట్టకుండా, తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ముచేయకుండా జీవితంలో కష్టపడి సొంత కాళ్ళ పై నిలబడాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైపులైన్ల మరమ్మతురదృష్ట్యా మూడు రోజులపాటు నీటి సరఫరా నిలిపివేత

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో మిషన్ భగీరథ పైపులైను మరమ్మతులు 145 ఎంఎల్ డి డబ్బా సబ్ స్టేషన్ లోమరమ్మతులు చేయనున్న నేపద్యం లో ఈ నెల 23 నుండి ఈ నెల 25 వరకు మూడు రోజులపాటు కోరుట్ల జగిత్యాల ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ ధర్మారం ఎండపల్లి మండలాలు మినహాయించి పరిధిలోని వున్న గ్రామాలకు మున్సిపాలిటీలకు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేయబడునని జగిత్యాల మిషన్ భగీరథ గ్రిడ్ కార్యనిర్వాహక ఇంజనీర్ జి శేఖర్ రెడ్డి తెలిపారు .

## ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా బిజెపి నాయకులు చిత్ర పటానికి నివాళులు అర్పించి శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం, సమ్మక్క గద్దెలు, ప్రభుత్వ స్కూల్, ఎస్సీ కమిటి హాల్ బూత్ కు 11 మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొప్ప దేశభక్తి, దూర దృష్టి గల నాయకుడు, విద్యవేత్త జాతీయ వాది శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలందరూ నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహారాజు, మడికొండ వెంకటేష్, దామోదర్, బూత్ అధ్యక్షులు మోటం శ్రీనివాస్, కంకల సంతోష్, కడమంచి యాదగిరి, దాసరపు అశోక్, దేవాల రెడ్డి, అభిలాష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగు నీటి శుభ్రతకు చర్యలు

◗మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలో ప్రజలకు అందించే త్రాగు నీటి శుభ్రతకు చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.ఒక మార్పు అభివృద్ధికి మలుపు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం మంచినీటి క్లోరినేషన్ శాతాన్ని మున్సిపల్ కమిషనర్ మోహన్ పరిశీలించారు. ఈసందర్భంగామున్సిపల్ కమిషనర్ మోహన్ మాట్లాడుతూ.. పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన,సురక్షి తమైన తాగునీరు అందించే లక్ష్యంతో మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు వార్డులలో మంచినీటి క్లోరినేషన్ శాతాన్ని క్షుణ్ణంగా పరిశీలించినట్లు తెలిపారు. తాగునీటిలో క్లోరినేషన్ శాతాన్ని సరైన నిష్పత్తిలో ఉన్నాయో లేదో తనిఖీ చేసి, అవసరమైన చోట తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ సిబ్బందికి ఆదేశించారు.ప్రజారోగ్యాన్ని కాపాడటంలో తాగునీటి శుద్ధి ఎంతో కీలకమని,ఇందుకోసం మున్సిపల్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.తాగునీటి తనిఖీ కార్యక్రమం ప్రజలకు సురక్షి తమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,ఇంచార్జ్ పిట్టర్ నర్సయ్య,అశోక్, నరేష్ ,ధర్మేందర్, చారి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన మాజీ మంత్రులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ శాసనసభ్యులు మరియు శాసనమండలి సభ్యుల సంఘం తరపున కీలక వినతిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే కార్యక్రమం సోమవారం సచివాలయంలో జరిగింది.ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు మరియు తెలంగాణ మొదటి ఆర్థిక సంఘం చైర్మన్ రాజేశం గౌడ్ మాజీ మంత్రివర్యులు రామ్ కిషన్ రావు , మాజీ శాసనసభ్యులు సత్యనారాయణ గౌడ్ కలిసి శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యుల సంఘం తరపున ఓ వినతిపత్రం అందజేశారు. అందులో, మాజీ శాసనసభ్యులు మరియు శాసనమండలి సభ్యుల ఆరోగ్య భీమాలో అవుట్ పేషెంట్ (ఓపి) చికిత్స బిల్లులను కూడా చేర్చాలి, అలాగే నగదు రహిత చికిత్స (క్యాష్ లెస్ ట్రీట్‌మెంట్) వసతి కల్పించాలని ముఖ్యంగా అభ్యర్థించారు.ఈ వినతిని సానుకూలంగా స్వీకరించిన మంత్రి శ్రీధర్ బాబు , లేజిస్లేటివ్ సెక్రటరీ డాక్టర్ నరసింహ , ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జ్. చొంగ్తు ఐ.ఏ.ఎస్. గారితో ఈ అంశంపై చర్చించారు.తరువాత, ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డితో స్వయంగా చర్చించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వారితో అపాయింట్‌మెంట్ కూడా ఇప్పిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం మాజీ శాసనసభ్యుల సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకొని జరిగిన ఒక ముఖ్యమైన పరిణామంగా అభివర్ణించబడుతోంది.

## ఎలబాక గ్రామ సర్పంచ్ స్థానాన్ని ఎస్సీ రిజర్వేషన్ చేయాలని ప్రజావాణిలో విజ్ఞప్తి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని ఎలబాక గ్రామంలో ఎస్సీ సామాజిక వర్గం ఓటర్లు 400 మంది ఉన్నప్పటికి గత 50 సంవత్సరాల నుండి ఒక్కసారి మాకు సర్పంచ్ స్థానం రిజర్వేషన్ రాలేదని, ప్రస్తుతం ఆ స్థానాన్ని రేపు జరుగబోయే స్థానిక ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ గా ప్రకటించాలని సోమవారం ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన అదే గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ఊట్ల దేవయ్యతో పాటు కొయ్యడ జాన్, ఊట్ల సుదర్శనం, జీవరత్నం, అశోక్, కాశపాక లూక, వేల్పుల స్టీఫెన్, దేవదాస్ ప్రజావాణిలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఆపరేషన్ ఆగదు..

◆మవోయిస్టుల ఎరివేత కొనసాగుతుంది..

◆వర్షకాలంలో సైతం కుంబింగ్

◆కేంద్ర హోంమంత్రి అమిత్‌షా..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

దేశ అంతర్గత భద్రతకు ఏళ్ల తరబడి ముప్పు వాటిల్లుతుండడంతో, బయటి దేశాల సమస్యకంటే దేశంలోని అంతర్గత విప్లవ గ్రూపులు అభివృద్దిని అడ్డుకుంటున్నాయని అలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దేశంలో స్థానంలేదని, "ఆపరేషన్ కగార్" ఎప్పటిలాగే యధావిధిగా కొనసాగుతుందని సోమవారం చత్తీస్‌ఘడ్ రాజదాని నవరాయ్‌పూర్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా స్పష్టం చేసారు. రానున్న వర్షకాలంలో సైతం కుంబింగ్ ఎప్పటిలాగే కొనసాగుతుందని, దండకారణ్యాన్ని జల్లెడ పట్టి వడపోస్తామని హోంమంత్రి ఇష్టగోష్టిగా మాట్లాడారు. మావోయిస్టు నక్సల్స్‌తో చర్చలు జరిపే ప్రసక్తేలేదని వారు బేషరతుగా ఆయుదాలు వదిలి పెట్టి జనజీవన స్రవంతిలో కలవాలని హోంమంత్రి అమిత్‌షా డిమాండ్ చేసారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నక్సలైట్లు లొంగిపోవాలని, వారికి అన్ని విధాల సమాజంలో గుర్తింపు పొందే విధంగా వారికి ఉపాధి కల్పిస్తామని, ఇచ్చిన పిలుపుకు కట్టుబడి లొంగిపోయేవారికి ప్రభుత్వం స్వాగతం పలుకుతుందని అన్నారు. లేనిపక్షంలో దేశ సమగ్రత, సంక్షేమం, అభివృద్ధి శాంతి భద్రతలు దృష్టిలో పెట్టుకుని, అరాచక శక్తులకు అవకాశం ఇవ్వమని ఎన్నటికి వారిని నిద్రపోనివ్వమని, 2026నాటికి మావోయిస్టు రహిత దేశంగా తీర్చిదిద్దుతామని హోంమంత్రి అమిత్‌షా మరోమారు పున:రుద్ఘటించారు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంతో పాటు దేశంలోని పలు రాష్ట్రాలలో నక్సలైట్ల సంఖ్యాబలం తగ్గిపోయిందని, దండకారణ్యంలోని ఆదివాసీ ప్రాంతాలలో ప్రభుత్వాలు అక్కడి ప్రజానికానికి మౌళిక సదుపాయాలు పెద్ద మొత్తంలో కల్పిస్తున్నాయని విద్యుత్, తాగునీరు, సాగునీరు, రోడ్లు, వైద్యం ఉపాధి అవకాశాలు ఎన్నో చేపట్టడం జరుగుతుందన్నారు. మావోయిస్టులు, ప్రజాసంఘాలు మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకుని, బేషరతుగా ఆయుదాలు పక్కనపెట్టి జనజీవన స్రవంతిలో కలిసి జీవించాలే తప్ప.. తుపాకులు చేతపడితే ఏరివేత తీవ్రతరం చేస్తామని హోంమంత్రి అమిత్‌షా తేల్చిచెప్పారు. అమిత్‌షా నవరాయ్‌పూర్‌లో మాట్లాడిన మాటలతో మావోయిస్టులకు ప్రభుత్వాలకు శాంతి చర్చలు ఇక పగటికలగానే మిగిలిపోవచ్చని ప్రజాసంఘాలు, మేధావి వర్గాలు వాపోతున్నాయి. భద్రత బలగాలు ఒక పక్క.. మావోయిస్టులు మరోపక్క ఇద్దరు భారతీయులై ఉండి, ఒకరినొకరు చంపడం.. చంపుకోవడాలను ప్రజలు, ప్రజాసంఘాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. హోంమంత్రి అమిత్‌షా మాటలు దేశ వ్యాప్తంగా సోమవారం చర్చానీయాంశంగా మారాయి.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 32 వార్డులో 13 లక్షల నిధులతో డ్రైనేజీ స్లాబ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,గోలి శ్రీనివాస్ ,అడువల లక్ష ్మణ్,మాజీ కౌన్సిలర్ కోరే గంగమళ్ళు,ధ్దీ నాగేశ్వర్,పుల్ల మల్లయ్య,పుల్ల మహేష్,నర్సయ్య, బింగి రాజశేఖర్,గట్టు రాజు,తివీ శ్రీనివాస్,మున్సిపల్ అధికారులు, పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్లు ,మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.జగిత్యాల పట్టణ 8వ వార్డులో టి యు ఎఫ్ ఐ డి సి నిధులు 5 లక్షలతో నిర్మించనున్న డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు కుమార్ .ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మల్లవ్వ తిరుమలయ్య వార్డు నాయకులు ఎల్జీ రమేష్, కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా రూ 237.71 కోట్ల నిధులు విడుదల

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రైతుభరోసా పథకం పెట్టుబడి సాయం నిధుల విడుదల సోమవారం కూడా కొనసాగినట్లు జిల్లా వయసాయశాఖ అధికారి వి. భాస్కర్సోమవారం తెలిపారుజగిత్యాల జిల్లాలోని మొత్తం 2,48,550 మంది రైతులు,4.18 లక్షల ఎకరాలకు చెంది ఎకరాకు రూ.6 వేల చొప్పున రూ.251.14 కోట్ల నిధులు రావలసి ఉందన్నారు.ఇప్పటి వరకు 221994 మంది రైతులకు రూ 237.71 కోట్ల నిధులు వచ్చాయన్నారు. మిగిలినవారికి నిధుల విడుదల కొనసాగుతుందని వివరించారు

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**◗జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్◗మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు ◗ ఎస్పి అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

డ్రగ్స్ రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుప్రతి సంవత్సరం జూన్ 26న నిర్వహించే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించే వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ,జిల్లా ఎస్పి అశోక్ కుమార్ సోమవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగినది. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఐఏఎస్ మాట్లాడుతూ ... మాదకద్రవ్యాల దుర్వినియోగంఅక్రమ రవాణా అవగహన వారోత్సవాల సందర్భంగా డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు, యువత/విద్యార్థులు కలిసి కట్టుగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద అన్నారు. మాదక ద్రవ్యాల బారిన పడుతున్న యువతను కాపాడేందుకు పోలీస్ శాఖ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మాదక ద్రవ్యాలపై అవగాహన పెంపొందించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు కూడా నాంది పలికినట్లైంది," అన్నారు.జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ మాట్లాడుతూ ... జిల్లాలో వారం రోజుల వరకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, కోరారు. జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక టీం ను ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరంగా చేపడతామన స్పష్టం చేశారు. యువతలో మానసిక ధైర్యం పెంపొందించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందన్నారు.ఈ





సందర్భంగా గా కలెక్టర్ ఎస్పీ సిబ్బంది తో కలిసి జాగ్రత్త మాదక ద్రవ్యాలు..మీ జీవితాన్ని నాశనం చేస్తాయి...డ్రగ్స్‌కు నో చెప్పండి" అనే పోస్టర్లు రిలీజ్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ఐ యాం అంటే డ్రగ్ సోల్జర్ అనే సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్ ,ఎస్పీ ఇతర అధికారులు మరియు సిబ్బంది ఫొటోలు దిగారు. ఈ యొక్క కార్యక్రమంలో అదనపు ఎస్పి భీమ్ రావు, డిఎస్పి రఘు చందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరిఫ్ అలీ ఖాన్,కరుణాకర్, మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన

కొడిమ్యాల, ప్రభాతవార్త:



విద్యార్థులు మాదక ద్రవ్యాల పట్ల దూరంగా ఉండాలని జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణ అవగాహన కార్యక్రమంలో సోమవారం రోజున నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ వేణు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వలన కలిగే అనారోగ్య సమస్యలను వివరించారు. డ్రగ్స్ మద్యం తాగడం అనేది వ్యసనంగా మారడం జబ్బు లాంటిదని దానికి విద్యార్థులు దూరంగా ఉండాలని కళాశాల ఆంటీ డ్రగ్ కమిటీ సభ్యులు భాస్కర్ తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు యువత మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు కళాశాల అధ్యాపకులకు తెలియజేయాలని సూచించారు. సమాజంలో మత్తు పదార్థాలను అరికట్టడంలో ముందుండాలని అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలు నిర్వహించిన పోలీసులు

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని రాజారంపల్లి నుండి పాతగూడూర్ వెళ్ళే దారిలో వంతెన సమీపంలో పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలను ఆపి వారికి బ్రీత్ ఎన్లైజర్‌తో తనిఖీలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా,ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోయినా, అనుమతి పత్రాలు లైసెన్స్ లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది సతీష్ రాజు వెంకటరెడ్డి కుమార్ కమలాకర్. పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో విలేకరి మృతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణ విలేకరి చిర్ర సుదర్శన్ గౌడ్ (55) ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం హుస్నాబాద్ లో జరిగిన ఓ శుభకార్యానికి హాజరై తిరిగి వస్తున్న క్రమంలో భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామ శివారులో బైక్ అదుపు తప్పి కందకంలో పడి మృతి చెందినట్లు వారు తెలిపారు. ఎల్కతుర్తి మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన చిర్ర సుదర్శన్ గత పదిహేను సంవత్సరాలుగా హుజురాబాద్ కేంద్రంగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్నారు. మృతి చెందిన పాత్రికేయుని కుటుంబ సభ్యులకు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులను టియుడబ్ల్యూజే (ఐజెయు) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, చంద్రశేఖర్ లతో పాటు హుజురాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు, జర్నలిస్టులు పరాంకుశం కిరణ్ కుమార్, ఆల్లి నరేందర్, నంబి భరణి కుమార్, మక్సుద్, బొడ్డు శీను, ముష్కి శ్రీనివాస్, మాచర్ల రాజు గౌడ్, నిమ్మటూరి సాయికృష్ణ, వేల్పుల సునీల్ కుమార్, కేదాసి శ్రీధర్, తిరుపతి, టేకుల సాగర్, సమ్మెట సతీష్, మండల యాదగిరి, కొండాల్ రెడ్డి, బాబురావు, తిరుపతి రెడ్డి, నరసింహ రెడ్డి, తాటిపాముల దేవేందర్, కుడికాల సాయిలు, నాగవెల్లి రాజు, మంతెన కిరణ్, చిర్ర కిషన్, గోస్కుల రాజు తదితరులు పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

## క్రిమి సంహారక మందు సేవించి వృద్ధుడి మృతి

ఎండపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని గోడిసెల పేట గ్రామంలో క్రిమిసంహారక మందు సేవించి వృద్ధుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది,వెల్గటూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపిన కథనం మేరకు మృతుడు గంగాధరి కొమురయ్య (70),గత 6 సంవత్సరాల నుండి అనారోగ్య సమస్యల తో బాధపడుతూ మందులు వాడుతున్నాడు, ఈ క్రమంలో వ్యాధులు నయం కాకపోవడంతో మనస్తాపంతో భరించలేక క్రిమిసంహారక మందు సేవించాడని చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రి కి హుటాహుటినా తరలించగా మధ్యాహ్నం సమయంలో చేరుకొగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారని మృతుని భార్య గంగాధరి లస్మవ్వ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.

# నేరాలు-దారుణాలు

## ద్విచక్ర వాహనం చెట్టుకు ఢీకొని యువకుని మృతి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కరీంనగర్ రూరల్ మండలం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. రూరల్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చొప్పదండి మండలం వెదురుగడ్డకు చెందిన విష్ణువర్ధన్ 29 ప్రతిమ మెడికల్ కళాశాలలో పనిచేసే కొద్ది రోజుల కిందట మానేశాడు. ఎక్కడ ఉపాధి దొరకపోవడంతో తిరిగి ప్రతిమ మెడికల్ కళాశాలలో పనిచేసేందుకు సోమవారం ఉదయం తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా బహదూర్ఖాన్ పేట వద్ద బండి అదుపుతప్పి చెట్టుకు ఢీ కొట్టాడు. ఈ ఘటన లో తలకు తీవ్ర గాయమైన విష్ణువర్ధన్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు మృతుడి వివరాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఘటన స్థలంలో పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## ఆపదలో యువకుడు

### దాతల కోసం ఎదురుచూపు

రామగిరి – ప్రభాతవార్త:





కల్వచర్ల గ్రామానికి చేసిన మేడగోని శ్రీనివాస్(లడ్డు)తండ్రి నర్సయ్య వయసు30,వృత్తిరీత్యా (ఆర్జీ టు ఏరియా లోనీ ఓసిపీ త్రి లో కాంట్రాక్ట్ డ్రైవర్ ) పనికి వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడం తో బైక్ మీద నుండి క్రిందపడి తల పగిలి బ్రెయిన్ కి తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే హైదరాబాద్ లోని వెల్నెస్ అమీర్ పేట హాస్పిటల్ కి తీసుకెల్లారు.బ్రెయిన్ సర్జరీ జరుగుతుందని దానికి దాదాపు 25 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు.వీరి దగ్గర అంత స్తోమత లేదు వీరిది నిరుపేద కుటుంబం కాబట్టి దయగల దాతలు మీకు తోచినంత సహాయం అందించాలని సోషల్ మీడియా వేదికగా కోరుతున్నారు.ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు.ఫోన్ పే:9390169680,9963803282 చేసి శ్రీనివాస్‌ని బ్రతికించగలరని కుటుంబ సభ్యులు,స్నేహితులు వేడుకుంటున్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసిన పట్టణ కాంగ్రెస్ నాయకులు

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త:

వేములవాడ నియోజకవర్గంలోని శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు సోమవారం పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై చర్చించి కోరుట్ల నియోజకవర్గానికి అత్యధిక నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. ఈ సమావేశంలో మెట్పల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ యమ రాజయ్య,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ గౌడ్, జట్టి రాకేష్,మని సాయి తదితరులు పాల్గొన్నారు.



# శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివస్) వేడుకలను నిర్వహించారు. బీజెపి 22వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ మాదవేని నరేష్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడు ముఖర్జీ అని, 1951లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించరన్నారు. ముఖర్జీ ఆధునిక హిందుత్వ, హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించి, హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ, జనసంఘ్‌ను స్థాపించి దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందాడన్నారు. ఆయన ఆశ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపెల్లి సాగర్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు సాదిగె మహేష్, బీజేవైఎం ఉపాధ్యక్షులు ధమ్మా సంతోష్, రాగంశెట్టి సాయి, కంఠం శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

**మేడిపల్లిలో.....** మేడిపల్లి మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిట్యాల సురేష్, పార్లమెంట్ కో కన్వీనర్ క్యాతం దశరథ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ముంజ శ్రీనివాస్, తొంబర్రావుపేట్ తాజా మాజీ సర్పంచ్ ధర్మారెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు గోస్కి మధు, మండల నాయకులు శ్రీగాదే రత్నాకర్ చారి, నరేష్, రమేష్, గణేష్, గంగాధర్, రాజేష్, సాయిరాం, వెంకటేష్, సురేష్, ఉదయ్, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త



## మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించిన సురభి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త**



కోరుట్ల మండలం జోగిన్ పల్లి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు మధు గౌడ్ మాతృమూర్తి కొద్దిరోజుల క్రితం మరణించారు. కాగా ఆమె కుటుంబ సభ్యులను జోగిన్ పల్లి వెళ్లి, నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ పరామర్శించారు. అనంతరం మండలంలోని జోగిన్ పల్లి గ్రామ రైతులతో కలిసి చాయ్ పే చర్చా కార్యక్రమంలో పాల్గొని గ్రామ రైతుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## యాదవుల ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలి

**బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్**



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** ఈనెల 30 వ తారీకు రోజున హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద యాదవ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న యాదవుల ఆత్మ గౌరవ సభ ను విజయవంతం చేయాలని బీసీ జన సభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్, జర్నలిస్ట్ పోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ యాదవ్ అన్నారు..సోమవారం యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అధ్యక్షతన కోరుట్ల పట్టణ కేంద్రంలో యాదవ సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజారామ్ యాదవ్ మాట్లాడుతూ యాదవులకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని, జనాభా ప్రాతిపదికన యాదవులకు నామినేటెడ్ పదవులలో యాదవులకు స్థానం కల్పించాలన్నారు. పదివేల కోట్లతో యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో, విద్యా ఉద్యోగ రంగాలలో బీసీలకు 42!! రిజర్వేషన్ లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా నాయకులు, తొట్ల చిన్నయ్య, మ్యాదరవేని రామాంజనేయులు, తిప్పన వేని రవి, అంకం శంకర్, గుండెల నాగేష్, ముక్కెర లింబాద్రి, జాల వినోద్, అరికంటి సాగర్, జాల చిన్న మొండయ్యా, ముక్కెర రాజగంగారాం, అలిశెట్టి భుచ్చి రాములు, అంజయ్య, మహేష్, గడేలా ప్రకాష్, అసరి అంజయ్య, దానవేణి సంజీవ్,డబుల్ మల్లేష్, అలిశెట్టి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాతో అన్నదాత కళ్ళల్లో ఆనందం

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



రైతు భరోసా నిధులు అకౌంట్లో జమకావడంతో రైతులు ఆనందంగా వున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం సీజన్ లో రైతులు పంటలు వేయడానికి ఇతరుల సహాయం కోసం చూడకుండాఎరువుల ధరలు పెరిగి ఇబ్బంది పడుతున్న వారికి ప్రభుత్వం జమ చేసిన ఎకరానికి 6 వేలు అన్నదాతలకు ఉపయోగ పడుతుందన్నారు. కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చిన రైతులు వెంటనే తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు..

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

**భీమారం, ప్రభాతవార్త :**



రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీలో భాగంగా సోమవారం మన్నెగూడెం ప్రాథమిక పాఠశాల లో భీమారం మండల విద్యాధికారి వై. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు ఇవ్వడం వలన విద్యార్థులపై ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు విద్యా భారాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం ద్వారా లక్షలాది మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని, గ్రామంలోని చదువుకునే పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 30వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం లో పేదవారి ఇంటి కల నెరవేర్చాలని ఇందిరమ్మ ఇంటి నిర్మాణం లో భాగంగా 30 వ వార్డులో సభ్యుల ఇందిరమ్మ ఇల్లు కొరకు సోమవారం భూమి పూజ చేశారు. ఈ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కొరకు తోడ్పడిన కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్ లకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు యం ఎ. నయీం, కాంగ్రెస్ పార్టీ 30వ వార్డు ఇన్చార్జి ఎంబేరి సత్యనారాయణ, పట్టణ మహిళ అధ్యక్షురాలు మచ్చ కవిత, వార్డు ఆఫీసర్ ముహమ్మద్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మత్తు పదార్థాలు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన

**కోరుట్ల, ప్రభాతవార్త :**



పట్టణంలోని పిఆర్బిఎం జూనియర్ కళాశాలలో కోరుట్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు పదార్థాలు , ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల సిఐ సురేష్ బాబు మాట్లాడుతూ డ్రగ్స్ పైన విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, మత్తు పదార్థాలు సేవించిన, విక్రయించిన, తరలించిన చట్టపరమైన శిక్షలకు అర్హులన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను, ఆర్థిక సమస్యల గూర్చి విద్యార్థులకు కులంకషంగా వివరించారు. కోరుట్ల పట్టణాన్ని డ్రస్సులు అంతా పట్టణంగా తీర్చిదిద్దుతామని పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామచంద్రం, కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్, కానిస్టేబుల్స్ విజయ్, సందీప్, రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్ బాబు

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన నల్ల కనకమ్మ ఇటీవల మరణించారు. వారి కుటుంబాన్ని సోమవారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు పరామర్శించి మృతికి గల కారణాలను మృతుని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రణవ్ వెంట ఎండి సాహెబ్ హుస్సేన్, నాయకులు నల్ల కొండల్ రెడ్డి, సిద్దపల్లి మహిపాల్ రెడ్డి, జడల శ్రీకాంత్, మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి, డైరెక్టర్ కామిడి శ్రీపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇన్స్పైర్ అవార్డ్స్ మానక్ పోస్టర్ ఆవిష్కరణ



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: పాఠశాల స్థాయి విద్యార్థుల మేధస్సు పదును పెట్టడానికి, వారిలోని వినూత్న ఆలోచనలు బహిర్గతం చేసి నూతన ఆవిష్కరణలు కనిపెట్టడానికి, సమాజంలో అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషించడానికి ఇన్స్పైర్ అవార్డ్స్ మానక్ ఒక వేదికగా పనిచేస్తోంది,జిల్లా లోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో 6వ తరగతి నుండి 12 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులనుండి ఇన్స్పైర్ అవార్డుల కొరకు నామినేషన్ల స్వీకరణ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,జిల్లా విద్యాధికారి కె రాము ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ పాఠశాలలు,ప్రైవేటు యాజమాన్య పాఠశాలలు కార్య క్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రతి పాఠశాల నుంచి 5 ప్రాజెక్టులు రూపొందించాలన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీస్థాయికి పోటీలకు ఎంపికయ్యేలా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. 6వతరగతి నుంచి 12వ తరగతి చదివే విద్యార్థులు పాల్గొనాలన్నారు. అన్ని పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయుల సహకారం తో ఈ కార్యక్రమాన్ని విజయవంతంచేయడానికి విద్యార్థులు ప్రాజెక్టులు తయారు చేసే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ కుమార్ , జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ లు పాల్గొన్నారు.

# సెర్ప్ ద్వారా ఏర్పాటు చేసిన యూనిట్ల పరిశీలన



జగిత్యాల రూరల్ ప్రభాతవార్త: సెర్ప్ ఐకేపీ ద్వారా బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి, గ్రామ సంఘాల ద్వారా మహిళా సంఘాల సభ్యులు రుణాలు తీసుకొని ఆయా ఆదాయభివృద్ధి యూనిట్లను ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందుతున్న క్రమంలో ఆ యూనిట్లు ఎలా నడుస్తున్నాయి, మార్కెటింగ్ సౌకర్యం ఆదాయాలు వ్యాయాలు లాభాలు నాణ్యత ప్రమాణాల్లో వినియోగదారుల సంతృప్తి తదితర అంశాలను సోమవారం రోజున రూరల్ మండలంలో పలు యూనిట్లను పరిశీలించడం జరిగింది అందులో భాగంగా అంతర్గం గ్రామానికి చెందిన మహిళా సభ్యురాలు లాగిశెట్టి. శ్రవంతి కి చెందిన బ్యూటీ పార్లర్ ఇమిటేషన్ జ్యూయేల్లరి యూనిట్ ని జగిత్యాల లో పరిశీలించడం జరిగిందిజిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి ఆదేశాల మేరకుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి యూనిట్ల ఏర్పాటు తద్వారా మహిళలు ఆర్థికంగా ఏదుగుతున్న విధానం ఇంకా భవిష్యత్ ప్రణాళికలు ఏ విదంగా ఉండాలి అనే అంశాలను సభ్యులను అడిగి తెలుసుకోవడం జరుగుతుందని మండల సెర్ప్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ వోదెల. గంగాధర్ అన్నారు అంతకు ముందు హస్నాబాద్, అంతర్గం పొలాస హైదర్ పల్లి, లక్ష్మీ పూర్ గ్రామాల్లో లక్ పతి దీదీ యాప్ నమోదు, ఉల్లాస్ టాస్ యాప్ నమోదు, స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ2025 సర్వే తదితర అంశాలను ఆయా గ్రామాల్లో చేస్తున్న విధానాన్ని పరిశీలించడం జరిగింది. సీ. సీ.లు పి. గంగారాం, బి. రవీందర్ పి. విద్యాసాగర్ బి. మరియా జి. శ్రీనివాస్, మండల సమాఖ్య అధ్యక్షురాలు మారు.సత్తవ్వ, వి. ఓ. ఏ. లు విజయ, పావని, మాధవి భాగ్యలక్ష్మి లావణ్య యమున రమ రూరల్ అర్బన్ మండ లాల వి.ఓ.ఏ.లు మహిళా సంఘాల సభ్యులు ఆయా గ్రామాల్లో పాల్గొ నడం జరిగింది

## శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడుతా

**◆సారంగాపూర్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన గీతా**



సారంగాపూర్ ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల ఎస్సై గా పాకాల గీతా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జగిత్యాల జిల్లాలో 8మంది ఎస్సైలు బదిలీ కాగా జగిత్యాల 2 ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పి.గీతారెడ్డి సారంగాపూర్కు బదిలీ అయ్యారు. దాంతో ఆమే సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై గీతా మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడుతానన్నారు. అసాంఘిక కార్యకలాపాలను అరికడుతానని చెప్పారు. యువత చెడు అలవాట్లకు పోయి బంగారు భవి ష్యత్తును పాడుచేసుకోవద్దని ఎస్సై గీతా సూచించారు.

## 2వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

**◆మహాసభల పోస్టర్ ఆవిష్కరణ**

**◆డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల పట్టణ కేంద్రంలో సోమవారం దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ ఆధ్వర్యంలో 2 వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భువనేశ్వర్ మాట్లాడుతూ... దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జులై 7,8 న వరంగల్లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని భూమేశ్వర్ పిలుపునిచ్చారు. అనంతరం సభకు 2వ మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మోనుగురు హన్మంత్,ఆరెల్లి జీవన్, దువాస లక్ష్మీ నారాయణ, , మోతే గంగ భవాని, బుధవ్వ,జువ్వ అనురాధ,కొండా రాజయ్య, ప్రభాకర్, గంగానార్సయ్య, ప్రవీణ్, లావణ్య, లక్ష్మి స్వప్న, ప్రజా నాట్యమండలి అధ్యక్షులు బొల్లె లక్ష్మణ్,

## కలెక్టర్కు పెన్షనర్ల మెగా మెమోరాండం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త: కేంద్రప్రభుత్వం లోకసభలో ఇటీవల ఆమోదించుకున్న పెన్షన్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని కోరుతూ సోమవారం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు పెన్షనర్లు మెగా మెమోరాండం ను సమర్పిస్తూ ప్రధాన మంత్రికి పంపాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, సహాయ అధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథంలు మాట్లాడుతూ మెగా మెమోరాండం లో పేర్కొన్న అంశాలను వివరించారు. పెన్షనర్లను పాత,కొత్త పెన్షన్ దారులుగా విడదీ యడము ఈ బిల్లులోని ముఖ్య విషయమన్నారు. ఈ బిల్లు చట్ట రూపంలో అమల్లోకి వస్తే పెన్షనర్లు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతారని, ఆ బిల్లును రద్దు చేయడానికి సుదీర్ఘ ఉద్యమాన్ని సాగించడానికి సంసిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పి.సి. హన్మంతరెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు ఎం.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల అశోక్ రావు, కే.సత్య నారాయణ,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి రాజ్ మోహన్,కోశాధికారి లక్ష్మీ నారాయణ, సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య,,మెట్పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు, ధర్మపురి అధ్యక్షుడు కే.గంగాధర్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజే శ్వర్, మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, నాయకులు కొక్కు నారాయణ, దేవేందర్రావు,ఎం.డి.ఇక్బాల్,మనోహర్,కరుణ,విజయలక్ష్మి, జిల్లా, డివి జన్,మండలాల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జిల్లా స్థాయి ఎంపికలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త: తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో హకీంపేట్, కరీంనగర్ ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్స్ నందు నాలుగవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు జిల్లా స్థాయి ఎంపికలు ఈ నెల 26 న జగిత్యాల స్వామి వివేకానంద మినీ స్టేడియం నందు జిల్లా యువజన క్రీడల శాఖ జగిత్యాల వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి డా. కోరుకంటి రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు

# జగిత్యాల వార్త

## గ్రీవెన్స్ డే - బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**◆జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 21 మంది అర్జీదారులతో ఎస్పీ గారు స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పిం చాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్లైన్లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ నాయకులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలి

**◆కోర్టుకు హాజరైన ఎమ్మార్పీఎస్ నేతలు**

**◆ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ మాదిగ డిమాండ్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన కోర్టు కు హాజరైన ఎమ్మార్పీఎస్ నాయకులు. 2022 ఆగస్టు 3న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ప్రధానమంత్రి తెలంగాణ పర్యటన సందర్భంగా జాతీయ రహ దారుల దిగ్బంధంలో భాగంగా కరీంనగర్ ప్రధాన రహదారి మల్యాల ఎక్స్ రోడ్ వద్ద దిబ్బంధం చేయడం జరిగింది. దిగ్బంధం చేస్తున్న సమయంలో మల్యాల పోలీసులు స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. ఏ1 మీసాల సాయిలు, ఏ 2 నక్క సతీష్, ఏ 3 సురుగు శ్రీనివాస్ ఏ4 బొల్లె అనిల్, ఏ5 నలవాల వినోద్, ఏ6 బెజ్జంకి శ్రీనివాస్, ఏ7 దొనకొండ నరేష్, ఏ 8 కట్కూరి కరుణాకర్ లపై కేసు నమోదు అయ్యాయి. ఈ కేసుల నేపథ్యంలో సోమవారం స్థానిక కోర్టుకు హాజరయ్యారు. ఈ నక్క సతీష్ మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సుదీర్ఘకాలం పోరాడి ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని, న్యాయబద్ధమైన మా పోరాటాన్ని అణచి వేయడానికై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి ఉద్యమాన్ని ఆపే విధంగా ప్రయత్నించారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులపైన పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# గుర్తింపు లేకున్నా పాఠశాలల నిర్వహణ

- ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్న ప్రైవేటు పాఠశాలలు
- ఇరుకు గదుల్లో తరగతుల నిర్వహణ
- అడ్డగోలుగా ఫీజుల వసూలు

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మెటుపల్లి పట్టణంలో పలు ప్రైవేటు పాటశాలలు ప్రభుత్వ అనుమతి ఉండి..తరగతుల నిర్వహణకు గుర్తింపు లేకున్నా విద్యార్థులచే బాహాటంగా పాటశాలల్లో తరగతులు నిర్వహించడం పట్ల..విద్యార్థుల జీవితాలతో విద్యాసంస్థలు తమ స్వలాభం కోసం చెలగాటం ఆడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.వివరాల్లోకి వెళితే..ప్రైవేట్ పాఠశాల స్థాపనకు, ప్రభుత్వ అనుమతి,గుర్తింపు పొందడానికి కొన్ని విధి విధానాలు ఉన్నాయి.కానీ పట్టణంలో కొందరు పాటశాల యాజమాన్యాలు అవేమి పట్టించుకోకుండా దర్జాగా తరగతులు నిర్వహించడం వెనుక ఆంతర్యం ఏమిటోనని పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. ఇందులో భాగంగా సాధారణంగా పాఠశాల స్థాపనకు ముందు విద్యాశాఖ నుండి అనుమతి తీసుకోవాలి.దీనికి గాను కొన్ని నిర్దిష్ట పత్రాలు అవసరమవుతాయి.వాటిని సమర్పించి, నిబంధనలు పాటించిన తర్వాత అనుమతి లభిస్తుంది.

**ప్రైవేట్ పాఠశాలకు అనుమతి విధానం దరఖాస్తు..**

సంబంధిత విద్యాశాఖ కార్యాలయంలో పాఠశాల స్థాపనకు మొదట దరఖాస్తు సమర్పించాలి.

**అవసరమైన పత్రాలు..**

దరఖాస్తుతో పాటు, పాఠశాల ఏర్పాటుకు సంబంధించిన అన్ని అవసరమైన పత్రాలు సమర్పించాలి.ఇందులో పాఠశాల భవనం,భూమి, ఫర్నీచర్,సిబ్బంది తదితర వివరాలు,విద్యా ప్రణాళిక ఇతర అవసరమైన సమాచారం ఉండాలి.

**పరిశీలన..**

విద్యాశాఖ అధికారులు దరఖాస్తు, సమర్పించిన పత్రాలను పరిశీలిస్తారు. అలాగే పాఠశాల భవనం,మౌలిక సదుపాయాలు, సిబ్బంది అర్హతలను తనిఖీ చేస్తారు. అనుమతి లేదా తిరస్కరణ..అధికారుల పరిశీలన తర్వాత,పాఠశాల నిబంధనలకు అనుగుణంగా ఉంటే అనుమతి మంజూరు చేస్తారు. ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా ఉంటే,అనుమతి తిరస్కరించ బడుతుంది. గుర్తింపు.. ప్రభుత్వ అనుమతి పొందిన తర్వాత,పాఠశాల గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకోవాలి.గుర్తింపు పొందిన తర్వాత,పాఠశాల విద్యార్థులను చేర్చుకోవడానికి,తరగతులు, పరీక్షలు నిర్వహించడానికి అర్హత



లభిస్తుంది.

**ముఖ్యమైన అంశాలు..**

భూమి , భవనం పాఠశాల కోసం తగినంత స్థలం,భవనం నిర్మాణం ఉండాలి. మౌలిక సదుపాయాలు.. తరగతి గదులు,గ్రంథాలయం, ప్రయోగ శాల,ఆట స్థలంతో పాటు, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు ఉండాలి.

**సిబ్బంది..**

అర్హత కలిగిన,శిక్షణ పొందిన ఉపాధ్యాయులు మాత్రమే ప్రైవేటు పాఠశాలలో బోధించాలి. పాఠ్యాంశాలు.. పాఠశాల సిలబస్ రాష్ట్ర విద్యా విధానానికి అనుగుణంగా ఉండాలి.

**ఫీజులు..**

పాఠశాల ఫీజులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉండాలి. పై నిబంధనలు ప్రతి ప్రైవేటు పాఠశాలలు తూ చా తప్పకుండా పాటించాలి కానీ..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ వైపు ప్రభుత్వ పాటశాలల్లో మెరుగైన విద్యావ్యవస్థ కోసం అహర్నిశలు కృషి చేస్తుంటే.. ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**మండల విద్యాశాఖ అధికారి వివరణ**

మెటుపల్లి పట్టణంలో ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలల గూర్చి మండల విద్యాశాఖ అధికారి మేకల చంద్రశేఖర్ ను ప్రభాతవార్త వివరణ కోరగా.. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వ గుర్తింపు కోసం అవసరమైన ధ్రువపత్రాలు సమర్పించి,తరగతులు నిర్వహించాలని తెలిపామని,అందులో రవీంద్ర,అబ్యాస పాఠశాలలకు నోటీసులు జారీ చేసినట్లు ఎంఈఓ తెలిపారు.




## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**మెట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



యువత మత్తు పదార్థాలకు అలవాటై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, ఉత్పదలకు దూరంగా ఉండాలని మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఇబ్రహీంపట్నం పోలీసువారి ఆధ్వర్యంలో సోమవారం మత్తు పదార్థాల పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న అనిల్ కుమార్ విద్యార్థులతో మాట్లాడారు. యువత మత్తుకి అలవాటు పడి విలువైన భవిష్యత్తును పాడు చేసుకోకుండా ఉన్నత చదువులు చదివి సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు పొందాలని సూచించారు. కష్టపడి చదివించే తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరును తీసుకురావాలి కానీ, చెడు అలవాట్లకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కోరారు. చెడు అలవాట్లు ఉన్న స్నేహితులతో చెడు స్నేహం చేయరాదని అన్నారు. విద్యార్థులందరూ ఇప్పటి నుంచి మంచి క్రమశిక్షణతో ఉండి చదువుతూ భవిష్యత్తులో తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. సీఐతోపాటు ఇబ్రహీంపట్నం ఇంచార్జ్ ఎస్సై రాజు నాయక్, కళాశాల ప్రిన్సిపల్ సంజయ్, ఇబ్రహీంపట్నం పోలీస్ సిబ్బంది చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్, డబ్బా, వేములకుర్తి, యామాపూర్, కోమటి కొండాపూర్, గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ సోమవారం చేశారు. అర్హులైన లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకోవడానికి ముగ్గు పోసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ నేరెళ్ల హేమలత దేవేందర్, దూదిగాం గంగాధర్, డబ్బా మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్, యువ నాయకులు దేశెట్టి జీవన్, డబ్బా మాజీ ఉపసర్పంచ్, ప్రస్తుత మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శులు రమేష్, రవళి ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు తీసుకున్న 20 మంది సోమవారం రోజు భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు ఏఎంసీ చైర్మన్ పుష్పలత నర్సయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పంచాయతీ సెక్రటరీ నారాయణరెడ్డి కలిసి కొబ్బరికాయ కొట్టి ఇంటి పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో రేగుంట మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్లు లక్ష్మారెడ్డి, దేవయ్య, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజా తిరుపతి, అంజయ్య,గంగాధర్, నరేష్, నారాయణ, డీలర్ నర్సయ్య, మోహన్, గంగారెడ్డి, బుచ్చిరెడ్డి, అశోక్, క్రాంతి, శ్రీను నర్సిరెడ్డి, కిరణ్, రాములు మల్కయ్య అందం రాజేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాత పుస్తకాల పంపిణి

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణంలోని డిడి నగర్‌కు చెందిన ప్రభుత్వ పాఠశాలలో సోమవారం మెట్ పల్లి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వారు 35 మంది పేద విద్యార్థులకు రాత పుస్తకాలను స్టేషనరీ ఇతర సామాగ్రి అందజేయడం జరిగింది. ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని మెట్ పల్లికి చెందిన ప్రముఖ వైద్యులు ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డా గంగాసాగర్, డా రమేష్‌రెడ్డి, డా రాజు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు అన్నివేళలా అందుబాటు ఉంది సహాయ సహకారాలు ఆర్థిక సహాయాన్ని అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ట్రస్ట్ అధ్యక్షులు సుర్గి శ్రీనివాస్‌గౌడ్,సభ్యులు నరేష్,రవి తేజ, సునీల్ చింటూ, సతీష్ లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత నోట్ బుక్ ల పంపిణీ

మల్లాపూర్ ప్రభాతవార్త:

మొగిలిపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 25 మంది నిరుపేద విద్యార్థులకు సోమవారం రోజున అదే గ్రామానికి చెందిన లైఫ్ కేర్ మెడికల్ యాజమాన్యం స్వచ్ఛంద సేవకుడు తోకల రాజు తన వంతు సహాయంగా పిల్లలకు అవసరమైన నోట్ బుక్స్ , పెన్నులు , పెన్సిల్లు స్వంచందంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేముల శ్రీనివాస్, విడిసి చైర్మన్ వంగ శ్రీనివాస్ రెడ్డి, రైటర్ గంగుల శ్రీనివాస్, సభ్యులు గాండ్ల శ్రీనివాస్, పీట్ల సాయి రాం, గంగుల జగదీశ్వర్, ఎల్ల అనిల్, ఉపాధ్యాయులు కృష్ణవేణి, బబ్బూరి రాజేందర్, సుమిత్రదేవి, స్రవంతి, నందిని తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించిన తోకల రాజును పలువురు అభినందించారు.



## కూయని చెత్త బండి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

పంచాయతీ సిబ్బంది పాలన వెక్కిరిస్తుంది. చెత్త బండి వచ్చిందోయ్ చెత్తను బండిలో వేయాలి అనే కూత మేజర్ గ్రామపంచాయతీ గంభీరావుపేట మండల కేంద్రంలో వినిపించడం లేదు. తెల్లవారిలోపు ఇంటి ముందుకు వచ్చే చెత్త బండి ట్రాక్టర్ కూత గత కొద్ది రోజులుగా వినిపించడం లేదు. గ్రామంలోని చెత్తను తీసుకెళ్లడానికి నిత్యం రెండు ట్రాక్టర్లు పనిచేస్తుండగా వాటి మైకులు చెడిపోయి రోజులు గడుస్తున్న పంచాయతీ సిబ్బంది పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. చెత్త బండి కి సంబంధించి కూత వినిపించకపోవడం చెత్త బండి ఎప్పుడు వస్తుంది ఎప్పుడు వెళ్తుందో ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొని ఉంది. మైక్ సౌండ్ వినిపించగా చెత్త బండి వచ్చింది తెలియక ఇండ్లలో చెత్త పేరుకు పోతుందని ఇండ్లలోని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలము ఆరంభమై సీజన్



వ్యాధులు ప్రబలే ప్రమాదము ఉన్నందున కనీసము చెత్త బండ్లకు సంబంధించి సౌండ్ ను ఏర్పాటు చేయడంలో పంచాయతీ సిబ్బంది నిరక్ష్యంగా వ్యవహరిస్తుందని వారి పనితీరుపై మండిపడుతున్నారు. ఇంత చిన్న విషయంలోనే ఇంత నిరక్ష్యంగా వ్యవహరిస్తుండడం గ్రామంలోని పంచాయతీ అధికారుల పాలనకు అద్దం పడుతుందని ప్రాంత ప్రజలు బహాటంగా ఆరోపిస్తున్నారు.

## ప్రైవేటు పాఠశాలను సందర్శించిన బీసీ సంఘం నేతలు.

*తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శుభోదయ ప్రైవేట్ పాఠశాలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మ్యాకల పరశురాములు బీసీ సంఘం నేతలతో సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మారుస్తున్నారు అని అన్నారు.జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలలో విద్యార్థులకు బుక్స్,యూనిఫాంలు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు నగరం కొమురవ్వ,మండల అధ్యక్షుడు ఎగుర్ల కరుణాకర్,జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి జక్కని త్రివేణి,ఎగుర్ల ప్రశాంత్,కనకరాజు,బండారి రేవతి,అనిల్ గౌడ్,ప్రసాద్,అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవంతో కట్టుకునేలా నాణ్యమైన చీరలు

*సిరిసిల్ల టౌన్ ప్రభాత్లవార్త*

రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు ఇందిరా మహిళా శక్తి కింద సిరిసిల్లలో సిద్ధం చేస్తున్న చీరలు పంపిణీ చేయనుండడం గర్వకారణమనిప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు ఆత్మగౌరవంతో కట్టు కునేలా నాణ్యమైన చీరలు సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సిరిసిల్ల పట్టణంలోని ఇందిరానగర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి చీరల నాణ్యతను పరిశీలించారు. అనంతరం చీరల ఉత్పత్తుల సేకరణ కార్యక్రమంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నేతన్నల రైతన్నల సంక్షేమం ఎజెండాగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయలను వానాకాలం పంట పెట్టుబడి క్రింద రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు. నేతలను సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కలెక్టర్ నుంచి చేనేత జౌళి శాఖ మంత్రి, ముఖ్యమంత్రి వరకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని అన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు పెండింగ్ బకాయిలను కూడా తమ ప్రజా ప్రభుత్వం పూర్తి స్థాయిలో చెల్లించడం జరిగిందని అన్నారు. పద్మశాలి భవన్ కు ప్రభుత్వం 5 కోట్ల, 3 కోట్ల రూపాయల సంఘాల నుంచి సేకరించి నిర్మించేలా ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ రంగంలో తయారయిన ప్రతి బట్ట ఆర్డర్ చేనేత కార్మికులకు అందిస్తున్న మన్నారు. . నేత కార్మికులను, పవర్ లూమ్ రంగానికి కాపాడే ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రజల దశాబ్దాల కల నూలు డిపో ఏర్పాటు చేశామని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ధార్మిక కార్మిక క్షేత్రంగా నిలిచిపోతుందని అన్నారు. వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో ఇప్పటి వరకు 150 కోట్ల రూపాయలను వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. 47 కోట్ల 98 లక్షల రూపాయల కలెక్టర్ ఖాతాలో జమ చేసే అభివృద్ధి పనులు వేగవంతం చేశామని అన్నారు. ఆలయ అభివృద్ధికి రాజన్న అనుమతి లభించిందని, 76 కోట్లతో ఆలయం 4 ఎకరాలకు విస్తరణ పనులు టెండర్లు పిలిచామని అన్నారు. ఈ కార్యక్రమంలో కే కే మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, చేనేత జౌళి శాఖ జేడీ వెంకటేశ్వర్ రావు, ఏడీ రాఘవరావు పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, కాముని వనిత తదితరులు పాల్గొన్నారు.

## మాధకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు కీలకం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మాధక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్క విద్యార్థి కృషి చేయాలనీ జిల్లా ఎస్ పి మహేష్ బి గితే పేర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థులు,పోలీస్ అధికారులు,సిబ్బందితో కలసి సోమవారం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా వల్ల భవిత ఎంతో నష్టపోతుందని సూచించారు.ఆరోగ్యకరమైన జీవితం కోసం ప్రతి ఒక్కరు ప్రకృతిని ప్రేమిస్తు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు.మాధక ద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థుల పాత్ర కీలకం అన్నారు.మాధక ద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై కుటుంబ సభ్యులకు,స్నేహితులకు,గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. చెడు వ్యాసనాలకు అలవాటు పడి కుటుంబాలను చిన్నా భిన్నం చేయకూడదని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత చెడు అలవాట్లకు లోనై తమ జీవితాన్ని బుగ్గి చేసుకుంటున్నారని, తల్లి దండ్రులు గమనించాలని తెలిపారు.అంతే కాకుండా ప్రతి ఒక్క విద్యార్థి ప్రకృతిని ప్రేమించాలని సూచించారు.చెట్లు మనిషికి జీవనాదారం అన్నారు. పరిసరాల చుట్టూ ప్రతి విద్యార్థి మొక్కలను నాటాలని పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని స్టేషన్ల పరిధిలో మొక్కలు నాటడం బృహత్తర కార్యక్రమంగా తీసుకున్నట్లు సూచించారు.అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి కాసేపు ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ మొగిలి,టాస్క్ఫోర్స్ సి.ఐ నటేష్,ఆర్.ఐ లు మధుకర్, యాదగిరి,ఎస్.ఐ లు అశోక్, శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీర్నపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

*వీర్నపల్లి ప్రభాత వార్త:*

వీర్నపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెడతానాపెల్లి చెంద్రమోళి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉండడానికి ఇల్లు లేని పేద బడుగుబలహీన వర్గాల ప్రజల ఇండ్ల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా మంజూరైన ఇంటి నిర్మాణానికి మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్,మండల ఏ ఎం సి చైర్మన్ లకావత్ రాములు నాయక్ తో కలసి భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏ ఎం సి డైరెక్టర్ జోగుల మంజుల కాంతయ్య,గుగులోతు హరిలాల్ నాయక్,సమల్ల సతీష్,దేశారాజు కుమార్,దేవనందం,మల్లారపు దేవయ్య,జంగం శంకరయ్య,పాటి భూమరాజు, కారోబార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు



# సిరిసిల్ల వార్త



## మత్తుపదార్థాలు మాధకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

*వీర్నపల్లి ప్రభాత వార్త:*



మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా పై అవగాహన వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు వీర్లపల్లి మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎమ్మార్వో ముక్తార్ పాషా,స్థానిక ఎస్సై ఎల్లా గౌడ్, వీర్నాపల్లి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు రంజిత్ కుమార్ సక్కారం నాయక్,ఎఫ్ బి ఓ కిరణ్ కుమార్,ప్రిన్సిపాల్ డాక్టర్ కే అశోక్,పోలీస్ సిబ్బంది,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు అనూష,చంటి,బాబు పీడీ.ప్రతాప్ కుమార్, రామస్వామి,వినోద్,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## ఫారెస్ట్ భూముల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించ కూడదా

*వీర్నపల్లి ప్రభాత వార్త:*

మారుమూల వీర్నపల్లి మండలంలో అధికంగా గిరిజన ప్రజలు నివసిస్తున్న ప్రాంతం గత ప్రభుత్వం గిరిజన తండాలను నూతన గ్రామపంచాయతీ లు ఏర్పాటు చేసి పాలన సిగించింది కానీ పది, ఇరువై ఇండ్లుగా పొడు భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు ఈ క్రమంలో వారు అక్కడే స్థిరనివాసం ఏర్పాటు చేసుకొని గుడిసెలు వేసుకొని కొంతమంది ఇండ్లు కట్టుకున్నారు ఫారెస్ట్ అధికారులు శాటిలైట్ సర్వేలు చేసి హద్దులు నిర్ణంచారు దున్నీ పంటలు పండించుకొవడానికి హక్కు పత్రాలు ఇచ్చారు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి పేదలకు ఉండడానికి ఇండ్లు ఇస్తే కట్టుకోవడానికి ఫారెస్ట్ అధికారులు అడ్డువాస్తున్నారు అడవి భూముల్లో ఇండ్లు నిర్మించుకోవడానికి అడ్డుచెప్పుతూ అనుమతి లేదని నిలిపివేయాడంతో చాల వరకు మండలంలోని గిరిజన ప్రజల ఇండ్ల నిర్మాణం ఆగిపోతోంది, ప్రభుత్వం ఇండ్ల మంజూరి పత్రం ఇచ్చినప్పటికీ నిర్మాణానికి జగలేని పరిస్థితి ఏర్పడింది గుడిసె వేసుకొని 20 సంవత్సరాల నుండి ఉన్న చోట ఇల్లు నిర్మించాని పరిస్థితి ఏర్పడింది,ఇలాంటి ఫారెస్ట్ అధికారుల అంక్షలు వేరే మండలాల్లో లేవని ఇలాంటి గిరిజన ప్రజలు అంటున్నారు,ఈ సమస్యను జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి మండల ప్రజాప్రతినిధులు ఈ సమస్యను జిల్లా కలెక్టర్ కు వివరించి పరిస్కార మార్గం చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు

## పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండల కేంద్రములో ఉన్న కేరళ మాడల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు సోమవారం ఫిర్యాదు చేశారు. సోమవారం జరిగిన ప్రజవాణిలో మండలం లోని వంతడుపుల గ్రామానికి చెందిన చిమ్మరగొట్టు శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. పాఠశాల యాజమాన్యం గత కొంత కాలంగా విద్యార్థుల వద్ద లక్షల్లో ఫీజులు వసూల్ చేస్తున్న అధికారులు స్పందించడం లేదన్నారు. అధిక ఫీజుల వల్ల పేద మధ్య తరగతి కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు.విద్యార్థుల తల్లి దండ్రులు యాజమాన్యాన్ని ఎన్నో సార్లు నిలదీసిన ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా పేద విద్యార్థులు చదువు కొనేలా కాకుండా చదువుకునేలా అధికారులు పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# భారత్ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ

**ఒకే దేశంఒకే జెండాఒకే రాజ్యాంగం కోసం తుదిదాక పోరాడిన నేత**

**కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



భారతదేశ అసలు సిసలైన హీరో శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. ఒకే దేశం ఒకే జెండా ఒకే రాజ్యాంగం ఉండాలని పరితపించడమే కాకుండా 370 ఆర్టికల్ రద్దు కోసం బలిదానమయ్యారని తెలిపారు. తన జీవిత సర్వస్వం సిద్ధాంతానికే అంకితం చేయడమే కాకుండా ఆ సిద్ధాంతం కోసం అధికార పదవులను కూడా త్రుణప్రాయంగా త్యజించిన మహనీయుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ అని స్మరించుకున్నారు. సోమవారం కరీంనగర్ లో శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అంతకుముందు తన తల్లితో కలిసి మొక్కను నాటారు. అనంతరం శ్యామాప్రసాద్ ముఖర్జీ దేశంకోసం చేసిన త్యాగాలను స్మరించుకుని మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంకోసం యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉండాలని జన సంఘ్ కార్యకర్తలను పిలుపునివ్వడమే కాకుండా కార్యకర్తలకు తుపాకీలిచ్చి పాకిస్తాన్ పై యుద్ధం చేయడానికి పంపిన వీరుడు. పార్టీ, వ్యక్తులు, రాజకీయాల కంటే దేశమే ఫస్ట్ అని చాటి చెప్పిన గొప్ప నేత శ్యామాప్రసాద్ ముఖర్జీ. దేశం కోసం ఆత్మ బలిదానం చేసుకున్న ఏకైక జాతీయ పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్ లో ఏకైక ప్రతిపక్ష నేత కూడా ఆయనే.తన జీవితాన్ని సిద్ధాంతానికి అంకితం చేయడమే కాకుండా అదే సిద్ధాంతం కోసం పదవులను సైతం త్రుణ ప్రాయంగా వదిలేసిన మహనీయుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ స్వతంత్ర ఫలాలు అట్టడుగు స్థాయి వరకు తీసుకెళ్లాలని పార్లమెంట్ లో పోరాడితే... డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సైతం శ్యామాప్రసాద్ కు మద్దతు తెలిపారంటే ఆయన గొప్పతనం, కమిట్‌మెంట్ ను అర్థం చేసుకోవచ్చు.ఆనాడు పర్మిట్ అవసరం లేదని పేర్కొంటూ కశ్మీర్ బయలుదేరిన శ్యామా ప్రసాద్ ముఖర్జీని నాటి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి కనీస సౌకర్యాలు లేని జైల్లో నిర్బంధానికి గురి చేసింది. అటువైపుగా వెళుతున్న నాటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ ముఖర్జీని పరామర్శిం చాలని సోయి లేకుండా వెళ్లిపోయారు.ఆ నిర్బంధంలోనే అనుమానాస్పద స్థితిలో ముఖర్జీ మరణిస్తే కనీసం విచారణ జరపని అమానవీయ ప్రభుత్వం కాంగ్రెస్‌ది.ఆయన చనిపోయాక కాశ్మీర్ కు వెళ్లడానికి వీసా తప్పనిసరి అనే విధానాన్ని నెహ్రూ ప్రభుత్వం రద్దు చేసింది. ఇది బీజేపీ సాధించిన తొలి విజయం. 370 ఆర్టికల్ ను రద్దు చేసి శ్యామా ప్రసాద్ ముఖర్జీ కలలు కన్న ఒకే దేశం ఒకే జెండా ఒకే రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకొచ్చిన మహానేత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.భారతదేశం ఆర్థిక స్వావలంబన సాధించాలని నిరంతరం శ్యామాప్రసాద్ ముఖర్జీ తపిస్తే... మేక్ ఇన్ ఇండియాతో ఆయన కలలను సాకారం చేసి సిద్ధాంతాల అమలుకు పరిపూర్ణంగా కట్టుబడి పనిచేస్తున్న గొప్ప నాయకుడు మోదీ. మోదీ నాయకత్వంలో భారత్ ఆర్థిక ప్రగతిలో అగ్రదేశాలతో పోటీ పడుతోంది. దేశ ప్రజలంతా మోదీ సర్కార్ కు అండగా నిలిచి భారత్ ను విశ్వగురు స్థానంలో నిలపాలనే లక్ష్యంలో భాగస్వాములు కావాలని కోరుతున్నను అని ఆ ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, కరీంనగర్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, మాజీ కార్పరేటర్లు బండ రమణారెడ్డి, కొలగాని శ్రీనివాస్‌పాల్గొన్నారు.

# అసంపూర్తిగా కల్వర్టు నిర్మాణం పనులు : పట్టించుకోని అధికారులు

**కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ప్రయాణికులకు పొంచి ఉన్న ప్రమాదం**

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మానకొండూర్ నుండి వేగురుపల్లి వెళ్లే ప్రధాన రహదారి వెల్ది గ్రామంలోని కల్వర్టునిర్మాణ పనులు కాంట్రాక్టర్ అసంపూర్తిగా చేపట్టడంతో ప్రయాణికులకు ప్రమాదం పొంచి ఉందని ఆర్అండ్‌బి అధికారులకు పలువురు పలుమార్లు తెలిపిన పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని వెల్ది గ్రామం నుండి మానకొండూరు వైపుకు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టు పై మరమ్మత్తులను ఎఫ్‌డిఆర్ నిధుల ద్వారా రూ 2 లక్షల రూపాయలతో ఓ కాంట్రాక్టర్ పాత పైపులను తొలగించి, వాటి స్థానంలో నూతనంగా 6 పైపులను ఏర్పాటుచేసి తూతూ మంత్రంగా మట్టి పోసి అసంపూర్తిగా నిర్మాణం పనులు చేపట్టి చేతులు దులిపేసుకున్నాడు. మానకొండూరు కు వెళ్లాలంటే ఇదే కల్వర్టు పై వేగురుపల్లి, లక్ష్మీపూర్, వెల్ది గ్రామాల ప్రజలు ప్రతిరోజు కరీంనగర్ పట్టణానికి పలు వాహనాలపై వెళ్లి వస్తుంటారు.పలు గ్రామాలలో నుండి పాఠశాలల బస్సులు, వ్యాన్లు, ఆర్టీసీ బస్సు ఇదే రహదారిపై వందలాదిమంది తరలి వెళ్తుంటారు. ప్రమాదం పొంచి ఉందని తెలిసిన తప్పని ప్రయాణం గా మారింది. ఏదైనా స్కూలు బస్సు, ఆర్టీసీ బస్సు అదుపుతప్పి కల్వర్టు లో బోల్తా పడితే చాలా ప్రాణనష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ అసంపూర్తిగా నిర్మాణ పనులు చేపడుతుంటే సంబంధిత ఆర్అండ్‌బి అధికారులు మండలంలో ఉంటే ప్రజాసమస్యలను ఎందుకు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత నాలుగు మాసాలుగా అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్తే సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి పూర్తిగా మరమ్మత్తు పనులు చేపడతామని చెప్పడమే తప్ప చేసింది ఏమీ లేదంటూ విమర్శిస్తున్నారు. కాంట్రాక్టర్లు ఇచ్చే పర్సంటేజ్ తీసుకొని అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా కల్వర్టు పై ప్రమాదం,ప్రాణనష్టం జరగకముందే జిల్లా అధికారులు స్పందించి నిర్మాణ పనులు పూర్తిగా చేపట్టాలని కోరుతున్నారు. అంతేకాకుండా చేపట్టిన మరమ్మత్తులతో వర్షాకాలంలో వరద నీటి ప్రవాహానికి సిమెంటు పైపులు ఆగవని, కల్వర్టు ఉన్నచోట మినీ బ్రిడ్జ్ ఏర్పాటు చేస్తేనే పలు గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా శాశ్వత పరిష్కారం అయ్యేవిధంగా పనులు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**వన మహోత్సవం,ప్రోటోకాల్ పై సంబంధిత అధికారులతో రివ్యూ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



వనమహోత్సవం కార్యక్రమం క్రింద మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వన మహోత్సవం, ప్రోటోకాల్ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,వన మహోత్సవం కార్యక్రమం క్రింద మన జిల్లా లో ప్రస్తుత సంవత్సరం 30 లక్షల పైగా మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించామని అన్నారు. ప్రతి శాఖ తమకు కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని అన్నారు.ప్రతి శాఖ ఎక్కడ మొక్కలు నాటుతున్నామో స్థలాల ఎంపిక వచ్చే సోమవారం నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.మొక్కలు నాటడం తో పాటు వాటి సంరక్షణకు అవసరమైన ట్రీగార్డ్,కర్ర మొదలైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.ప్రతి శాఖ ఏ మొక్కలు నాటుతున్నామో స్పష్టమైన రికార్డు మెయింటైన్ చేయాలని అన్నారు.2 మీటర్ల ఎత్తు కంటే చిన్న మొక్కలు పెట్టడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి శాఖ మొక్కలు నాటే స్థలం ట్యాగ్ చేసి పెట్టుకోవాలని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలో లక్ష్యం చేరుకునేందుకు అవసరమైన మేర గుంతల తవ్వకం పనులు ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టాలని కలెక్టర్ సూచించారు.మన మహోత్సవం కార్యక్రమం క్రింద సర్వైవల్ రేట్ అధికంగా ఉండే మొక్కలు నాటడానికి ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ తెలిపారు.పట్టణ ప్రాంతాల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని అన్నారు.వార్డు అధికారులు తమ వార్డు పరిధిలో మొక్కలు నాటడం వాటి సంరక్షణకు బాధ్యతలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు.ప్రోటోకాల్ కింద ప్రభుత్వ కార్యక్రమాలకు ఎవరిని ఆహ్వానించారో వివరాలతో కూడిన నివేదికను ప్రతి శాఖ అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి శాఖ పరిధిలో పెండింగ్ ఫైల్స్ వివరాలను అందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విద్యా సంస్థల నుంచి విద్యార్థినీలకు ఆహ్వానం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణి ఆధ్వర్యంలో నడుస్తున్న మహిళా జూనియర్ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల, కొత్తగూడెం పీజీ కళాశాలల్లో విద్యార్థినీలకు ఆహ్వానం పలుకుతున్నట్లు మహిళా డిగ్రీ కళాశాల కొత్తగూడెం హెచ్ఓడి కంప్యూటర్ సైన్స్ డాక్టర్ ఏ.దేవికా,లెక్చరర్ ఇన్ ఇంగ్లీష్ కె.ఆషా జ్యోతి,కొత్తగూడెం జూనియర్ మహిళా కళాశాల లెక్చరర్ టి.నాగమ్మ తెలిపారు.యైటింక్లయిన్‌కాలనీ సెక్టార్ 3 స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సింగరేణి సంస్థలోని విద్యా విధానం వసతులు తదితర వివరాలను తెలియజేశారు. సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం నిరంతర పర్యవేక్షణ, ప్రత్యేక చొరవ, కృషి, సహకారంతో ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్ సారథ్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి.సంధ్య రాణి ప్రత్యక్ష పర్యవేక్షణలో సుశిక్షితులైన అనుభవజ్ఞులైన అధ్యాపకులచే అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యని విద్యార్థినులకు ప్రయోజనకరంగా మార్చడంలో కంప్యూటర్ నాలెడ్జి ఆధారిత కోర్సులు ఎంతో ఉపయోగకరమని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, డేటా సైన్స్ వంటి కోర్సుల ద్వారా విద్యార్థినుల్లో మెరుగైన విశ్లేషణాత్మక ధోరణుల పెంపుతో పాటుగా అనేక రంగాల్లో పలు ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. అలాగే చైర్మన్ ప్రోద్బలంతో యూనివర్శిటీ సెలబస్‌కు సంబందం లేకుండా ఇంగ్లీష్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీని వల్ల కమ్యూనికేషన్ స్కిల్ మెరుగవుతాయని అన్నారు.సింగరేణి విద్యా సంస్థలో చేరేవారు దోస్త్ ఆప్ ద్వారా సింగరేణి కళాశాలను ఎన్నుకొని పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని వారు అన్నారు.అలాగే ఈ సంవత్సరం నుండి జూనియర్ కళాశాలలో నీట్, జెఇఇ మెయిన్స్ సంబంధిత కోచింగ్‌లను కూడా ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు.

# నగరంలో పారిశుధ్యాన్ని మెరుగు పరచాలి

**దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి**

**సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలలో వర్షాకాలం ప్రారంభమైనందున పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన సిపిఐ నగర సమితి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్‌తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడుతూ నగర లోని డివిజన్‌లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఓపెన్ డ్రైనేజీలలో మురుగునీరు నిలువ ఉండి రోడ్లపై పారడం వల్ల దోమలు, ఈగలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని, ఓపెన్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలలో మురుగును ఎప్పటికప్పుడు పారిశుధ్య సిబ్బందిచే శుభ్రం చేయించే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా రోడ్లపై వర్షం వస్తే నీరు ఎక్కడికక్కడే నిలువ ఉంటుందని, దీని వల్ల వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. వెంటనే రోడ్డు పై నీళ్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా అన్ని డివిజన్లలో రాత్రులందు వీధిలైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని డివిజన్‌లలో ప్రధాన రోడ్లపై పడ్డ గుంతలను పూడ్చుడానికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ, ఎఐటియుసి నాయకులు తాళ్ళపల్లి మల్లయ్య, మాటేటి శంకర్, తొడుపునూరి రమేశ్ కుమార్, ఎం.ఎ.గౌస్, పడాల కనకరాజు, సిరిసిల్ల మల్లేశ్, అబ్దుల్ కరీం, ప్రీతం, నవీన్, జగన్, సిర్ర మైసయ్య, చిలుముల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జింక్ కార్నర్‌లను ఏర్పాటు చేయాలి : కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో డయేరియా వ్యాధి నివారణ చర్యల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల్లో జింక్ కార్నర్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమానంతరం "స్టాప్ డయేరియా"పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జులై 31వ తేదీ వరకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్టాప్ డయేరియా క్యాంపియన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిల్లలలో అస్వస్థతను తగ్గించడానికి, డయేరియా నిర్మూలనకు,శిశు మరణాలు సంభవించకుండా చేసేందుకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. ఐదు సంవత్సరాలలో పిల్లలందరికీ ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది అందజేస్తారని, ఆరోగ్య సిబ్బంది సూచించిన విధంగా వాడాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పాఠశాలలో జింక్ కార్నర్ లను ఏర్పాటు చేసి తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు అందుబాటులో ఉంచాలని అన్నారు.ఎంపీడీవోలు ,తహసిల్దార్లు,ఎంఈఓ లు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని, గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. శుభ్రమైన తాగునీరు, వ్యక్తిగత పరిశుభ్రత వంటి విషయాలను గురించి ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత ఆరోగ్య సిబ్బంది పై ఉందని అన్నారు. అనంతరం ఈనెల 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు.





**ప్రజావాణికి 263 దరఖాస్తులు:**

సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 263దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అర్జీల సత్వరపరిష్కారం కోసం సంబంధిత అధికారులకు బదిలీచేశారు.ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీకిరణ్, మున్సిపల్‌కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డిటిడిఓ పవన్ కుమార్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఒలంపిక్ క్రీడల ఔనత్యాన్ని చాటిన అల్ఫోర్స్

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



ఒలంపిక్ క్రీడలకు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని, వాటి ద్వారానే దేశాల మధ్య సహాయంతో పాటు సమన్వయాన్ని ఏర్పాటు చేయవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో స్ఫూర్తిదాయకంగా నిర్వహింపబడినటువంటి అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై క్రీడా జ్యోతిని వెలిగించి, పతాకావిష్కరణ చేసి మాట్లాడారు.ఒలంపిక్ క్రీడలు చాలా పురాతనమైనవని,ఈ క్రీడల ద్వారా వివిధ దేశాల పట్ల సత్సంబంధాలు కొనసాగుతున్నాయన్నారు. వివిధ దేశాల మధ్య వైరం ఉన్నప్పటికి ఈ క్రీడల ద్వార సమసిపోతుందని, శాంతి స్థాపనకు మార్గం ఉంటుందన్నారు. క్రీడల ద్వారా దేశ ఔనత్యాన్ని పెంపొందించడమే కాకుండా ఆర్థికంగా దేశానికి వనరులు పెరుగుతాయని తెలిపారు. ముఖ్యంగా ప్రజల యొక్క తలసరి ఆదాయం సైతం పెరుగుతుందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు.దేశంలో భారతదేశ ప్రభుత్వం వారు అనేక సదుపాయాలతో పాటు పారితోషకాలను సైతం ఇస్తున్నదని వీటన్నింటిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకున్నట్లైతే క్రీడలలో అగ్రగామిగా ఉండవచ్చని అభిప్రాయపడ్డారు.పురాతన కాలంలో ప్రారంభమైన ఈ క్రీడ నేటికి వన్నె తగ్గకుండా ప్రతి సం రెట్టింపు ఉత్సాహంతో సన్నాహకంగా నిర్వహిస్తు లోటుపాట్లను సరిచేసుకుంటు ఉత్తమంగా పాల్గొంటున్నారని కొనియాడారు. భారతదేశంలో భారత్ ఒలంపిక్ సంఘం వారి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, ప్రోత్సహకాలను అందజేయడం శుభ పరిణామమని తెలిపారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రధానంగా క్రీడల్లో జరిగే లాభాలు,నృత్యప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అద్భుత ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు పారితోషకాలను అందజేసి అభినందిస్తూ భవిష్యత్తు ల్లో పలు క్రీడా పోటీలలో పాల్గొని క్రీడా స్ఫూర్తి చాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రకృతిని ప్రేమిద్దాం. చెడు వ్యసనాలకు దూరంగా ఉందాం

ప్రభాత వార్త కోనరావుపేట:

ప్రకృతి నీ ప్రేమిద్దాం చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి అన్నారు డగ్స్ వ్యతిరేక వారోత్సవాల సందర్భముగా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో,పోలీస్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భముగా ఎస్ఐ మాట్లాడుతూ. మొక్కలు నాటాలి పర్యావరణాన్ని కాపాడాలని నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. కాలుష్య నివారణాన్ని నిర్మూలించాలని కాలుష్యాన్ని తగ్గించేందుకు, మొక్కలు నాటాలని అవి వృక్షాలుగా ఏర్పడి కాలుష్య నివారణను అరికట్టి వర్షాలు సమృద్ధిగా పడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో అటవీ అధికారి శ్రీనివాస్ ఎ ఎస్ ఐ తిరుమల్ హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బండి సంజయ్ విమర్శలు మానుకోవాలి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అనవసరమైన విమర్శలు మానుకోవాలనీ బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణ రావు అన్నారు.సోమవారం కరీంనగర్ లో ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ పైన,మీద వ్యక్తిగతంగా దూషించిన బండి సంజయ్ వాక్యాలను ఖండిస్తూన్నట్లు తెలిపారు. అదే విధంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ మీద, బీఆర్ఎస్ పార్టీ మీద చేసిన నిరాధారమైన ఆరోపానలను మానుకోవాలన్నారు.బండి సంజయ్ పద్ధతి మార్చుకోవాలని నిజాలను తెలుసుకొని మాట్లాడాలని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో, బిఆర్ఎస్‌పార్టీ కరీంనగర్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్,మాజీ కరీంనగర్ గ్రంధాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల మౌలిక వసతుల కల్పనే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

బిఆర్ఎస్ మోసపూరిత పార్టీ

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రజల మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు.ఎలిగేడు మండల కేంద్రం నుంచి గర్రెపల్లి వరకు రూ.6 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించబోయే డబల్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, పెద్దపల్లి నియోజకవర్గంలో పలు గ్రామీణ రహదారులు నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు.ఎలిగేడు నుండి సుల్తాన్‌పూర్ వరకు గర్రెపల్లిరోడ్డు వైపుగా రూ.6 కోట్ల నిధులతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాయ మాటలతో మభ్యపెట్టి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన మేరకు నాలుగు పోలీస్‌స్టేషన్‌లను ప్రారంభించుకున్నామని, అలాగే త్వరలోనే సుగ్లంపల్లి నుండి ముప్పిరితోట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం ప్రతిపాదనలు పంపించడం జరిగిందని,నియోజకవర్గంలో ఏడాది లోపు గ్రామీణ రోడ్లు పూర్తి చేస్తామని తెలిపారు.గ్రామీణ ప్రజల మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు సమా రాజేశ్వర్‌రెడ్డి,దుగ్యాల సంతూష్ రావు,అర్షణాలి వెంకటేశ్వర్‌రావు,కోరకంటి వెంకట్వేశ్వర్‌రావు, నర్వారీ సుధాకర్రెడ్డి, రమేష్‌బాబు,బూర్లసత్యం,సత్యనారాయణ,రమేష్, తదితరులున్నారు.

# కరీంనగర్ వార్త

## మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు

డ్రగ్స్ ,గంజాయి నిర్మూలనకు కృషి చేయాలి

గోదావరిఖని ఏసిపి మడత రమేష్

మొక్కలు నాటిన సెక్రెట్ హార్ట్ స్కూల్ విద్యార్థులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో,ప్రభాతవార్త:



మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దని, విద్యార్థులు చెడు వ్యసనాలకులోను కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ సూచించారు.మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా హీల్ యూవర్ మైండ్ అండ్ ప్లాంట్ ఎ ట్రీ సే టూ నో టూ డ్రగ్స్ అనే నినాదంతో గురువారం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సెక్రెడ్ హార్ట్ స్కూల్‌లో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గంజాయి, మత్తుపదార్థాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన, పిల్లలతో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు.కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకుని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. మీ కాలనీ, మీ చుట్టూ ప్రక్కల ప్రాంతంలో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే పోలీస్ దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఎసిపి, సిఐ, ఎస్ఐలు విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి,ఎస్ఐ రమేష్,భూమేష్, పోలీస్ సిబ్బంది,టీచర్స్ ,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్యాంప్రసాద్ ముఖర్జీ చేపట్టిన పోరాటం దేశ చరిత్రలో మైలురాయిగా నిలిచింది

బిజెపి రామగుండం ఇన్‌చార్జీ కందుల సంధ్యారాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఒక దేశం, ఒక జెండా, ఒక రాజ్యాంగం అనే నినాదంతో శ్యాంప్రసాద్ ముఖర్జీ చేపట్టిన పోరాటం భారత దేశ చరిత్రలో మైలురాయిగా నిలిచిందని, బిజెపి రామగుండం ఇన్‌చార్జీ కందుల సంధ్యారాణి అన్నారు. డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్‌ను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జనగామ మండలంలో జీఎం కాలనీ శ్రీ సంజీవ ఆంజనేయ స్వామి ఆలయంలో రామగుండం నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ భద్రత, సమగ్రత కోసం తన ప్రాణాలు అర్పించిన గొప్ప నేత శ్యామ ప్రకాశ్ ముఖర్జీ అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ మండలం అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ, గుండెబోయిన వెంకటయ్య, పోలేరాజు, సిహెచ్.కనకరాజు,జనగామ సాయిలు, తడగొండ నర్సయ్య, మచ్చ విశ్వాస్, బండారి శ్యామ్, ఇరుగురాల శివకుమార్, ఒనకర్ భరత్, క్యాదాసి శంకర్, గుండబోయిన పృథ్వీరాజ్, కొమురవెల్లి విశ్వనాథ్, దండి అరుణ్ కుమార్, గుండెబోయిన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ పిజి హెచ్ఎం.. ఫిజికల్ డైరెక్టర్ కొండపాక శంకరయ్య మృతి..



### శోకసంద్రంలో జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంతం..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తన వృత్తిని దైవంగా భావించి వృత్తి నిబద్ధతతనే సామాజిక బాధ్యతగా స్వీకరించి, పేద విద్యార్థుల పాలిట పెన్నిందిగా రాష్ట్ర వ్యాయామ ఉత్తమ ఉపాధ్యాయుడిగా అనేక మన్నలను పొందిన రిటైర్డ్ పిజి హెచ్ఎం ఫిజికల్ డైరెక్టర్ కొండపాకక శంకరయ్య సోమవారం అనారోగ్యంతో హుజురాబాద్‌లోని తన స్వగ్రామంలో మృతి చెందారు. రెండోవ తరం ఫిజకల్ డైరెక్టర్‌గా కరీంనగర్ జిల్లా నుండి రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయునిగా మండల స్థాయి, జోనల్ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి క్రీడ పోటీలను ప్రతియేట ప్రభుత్వానికి వాదోడు, చేదోడుగా ఉండి, నిర్వహించే శంకరయ్య మృతిని విద్యార్థిలోకం వ్యాయామ ఉపాధ్యాయులు జీర్ణించుకోలేకపోతున్నారు. జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో పుట్టి పెరిగిన కొండపాక శంకరయ్య తన 38సంవత్సరాల సర్వీస్‌లో వేలాది మంది విద్యార్థులకు క్రీడల్లో ప్రావిణ్యం కల్పించారు. చదువుకోలేని ఆర్థిక స్థితిగతులలో గరిబు విద్యార్థులకు అండగా నిలిచి, తనకు తోచిన ఆర్థిక సహాకారాన్ని అందించి, వందలాది మందికి ఉన్నత చదువులు చదువుకునే అవకాశం రాష్ట్ర స్థాయి క్రీడలలో ఎంతో మందిని తీర్చిదిద్ది ఉత్తమ పౌరులుగా నిలిచిన వందల మంది ఈరోజు పోలీస్ శాఖలలో వివిధ హోదాలలో పనిచేస్తున్నారు. కొంత కాలం క్రితమే పదవి విరమణ పొందిన శంకరయ్య హుజురాబాద్ మండలంలో సొంత ఇంటిని నిర్మించుకుని అక్కడే నివాసం ఉంటున్నారు. విద్యార్థి లోకానికి కొండపాక శంకరయ్య విద్యబుద్ధులతో పాటు నేటి సమకాలిన సమాజంలో ఉన్న వివక్ష, అనిచివేతలు, అసమానతలు రూపుమాపాలని కోరుకున్న మహోన్నతమైన వ్యక్తి శంకరయ్య అని పలువురు వ్యాయామ ఉపాద్యాయులు ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కన్నీంటి పర్యాంతమయ్యారు. ఫిజికల్ డైరెక్టర్‌గా శంకరయ్య తాను ఉద్యోగం చేసిన కాలంలో మల్యాల, బోయినపల్లి, ఎల్కతుర్తి, గోపాలపూర్, మంథిని, జమ్మికుంట, లక్కారం ప్రభుత్వ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించి ప్రజల మన్నలను పొందారు. తన జీవిత కాలంలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడకారులను తీర్చిదిద్ది, ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపాడు. విద్యార్థులకు చదువుతో పాటు వ్యాయామ విద్య రోజుకు ఒక గంట పాటు ఆసక్తి ఉన్న క్రీడలలో పాల్గొంటే శారీరక, మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని ఆయన నిత్యం విద్యార్థులకు పదే పదే చెప్పేవారని ఆయన పూర్వ విద్యార్థులు వాపోయారు. శంకరయ్య పార్థివదేహాన్ని మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, రాష్ట్ర డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు పల్కాల ఈశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి పంజాల సదానందంలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు కొన్ని రాజిరెడ్డి, కర్ర వెంకట్‌రెడ్డి, పి రాజయ్య, కె రాజేంద్రప్రసాద్, హెడవర్డ్ వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థులు పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కొండపాక శంకరయ్య మృతితో హుజురాబాద్, జమ్మికుంట ప్రాంతాలతో పాటు మడిపల్లి గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# సమాజ నిర్మాతను.. ఆదర్శంగా తీసుకోవాలి.. ఆత్మ బలిదాన్ దివాస్‌లో.. రాజు



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు, మానవ జీవన విధానంలో ఆరోగ్య పరిరక్షణ సవ్యంగా ఉండాలంటే ప్రతి వ్యక్తి తన బాధ్యతగా మొక్కలను నాటి వాటిని సంరక్షించినప్పుడే.. మానవుని జీవన మనుగడ ముందుకు సాగుతుందని భారతీయ జనతా పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 20 పోలింగ్ బూత్‌లలో విరివిరిగా బిజెపి నాయకులు మొక్కలు నాటారు. సోమవారం అధ్యాత్మిక సమాజ నిర్మాత శ్రీ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆత్మ బలిదాన్ దివాస్ సందర్భంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు విరివిరిగా మొక్కలు నాటారు. మున్సిపాలిటీలోని 20పోలింగ్ బూత్‌ల పరిధిలో పలువార్డులో శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులు అర్పించి, మొక్కలు నాటారు. ఈసందర్భంగా పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్‌కి, ప్రత్యేక స్వయం ప్రతిపత్తి, ఆర్టికల్ 370 కల్పించిన ఢిల్లీ ఒప్పందాన్ని వ్యతిరేకించి, అనాటి కాంగ్రెస్ పార్టీ నుండి బయటకు వచ్చిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆక్టోబర్ 21, 1951లో జన్‌సంఘ్ పార్టీని స్థాపించి, భారతదేశానికి దిశ, నిర్ధేశం చూపారని రాజు అన్నారు. 1952 ఎన్నికల్లో మూడు ఎంపి సీట్లు, 33ఎమ్మెల్యే సీట్లు గెలుచుకుని, ఆనాడు నెహ్రూ ప్రభుత్వాన్ని కాశ్మీర్‌కి ఆర్టికల్ 370 ప్రకారం స్వయం ప్రతిపత్తి కల్పించాలని కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా అడిగిన వెంటనే నెహ్రూ ప్రధాని హోదాలో కాశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి హోదాను కల్పించడాన్ని వ్యతిరేకించిన వ్యక్తి శ్యాప్రసాద్ ముఖర్జీ అని రాజు పేర్కొన్నారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాల కొనసాగింపుకు మోది ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దు చేసి, శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘనమైన నివాళులు అర్పించారని రాజు గుర్తు చేసారు. మానవాళి మనుగడకు శ్యాప్రసాద్ ముఖర్జీ సూచించిన మార్గం యావత్ భారతవనికి దిక్సూచి అని, మహానీయులు చూపిన అడుగుజాడల్లో నేటి యువతరం ముందుకు సాగాలని రామారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల రాజేందర్, దండు కొమురయ్య, ఆవాల రాజిరెడ్డి, కంకణాల రమారెడ్డి, రావుల మహిపాల్, ముకుంద సుధాకర్, అప్పాల రవీందర్, ప్రవీణ్, మల్లేష్, స్వరూప, గంగభవానిలతో పాటు అనేక మంది ప్రజలు పాల్గొన్నారు.

# నేడు హుజురాబాద్‌లో.. ఆర్టిసీ డయల్ యువర్ డిఎం..



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఆర్టిసీ డిపో పరిధిలోని పట్టణాలు, గ్రామాలకు డిపో నుండి నిత్యం అందుతున్న ప్రయాణ సౌకర్యాలలో లోసుగులు ఉన్న మరిన్ని సదుపాయాలు కావాలన్న అన్ని వర్గాల ప్రయాణికుల నుండి వారి అమూల్యమైన సలహాలు, సూచనలు ఈరోజు మంగళవారం ఉదయం 11గంటల నుండి 12గంటల వరకు నిర్వహించే హుజురాబాద్ ఆర్టిసీ డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో పాల్గొనవల్సిన ఉత్సాహవంతులు 99592 25924 నెంబర్‌కు నేరుగా డిఎం (డిపో మేనేజర్) వి రవీంద్రానాథ్‌తో సెల్‌ఫోన్ ద్వారా ముఖాముఖి మాట్లాడే అవకాశం కల్పిస్తున్నట్లు డిపో మేనేజర్ సోమవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు. డిపో పరిధిలో ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయంగా ఆర్టిసీ ప్రజల ముందుకు వచ్చిందని డిఎం పేర్కొన్నారు.

### ఈ నెల 27న యాదగిరిగుట్ట తీర్థయాత్రకు స్పెషల్ సూపర్సి లక్సరీ బస్సు.,.

ఆర్టిసీ అన్ని వర్గాల ప్రయాణికుల మన్నలను పొందేందుకు ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టిసీ ఆర్థికంగా బలోపేతం కావడానికి వినూత్న పథకాలను రూపిందిస్తుంది. ఇటీవలనే హుజురాబద్ నుండి కొద్ది రోజుల క్రితం తమిళనాడు రాష్ట్రంలోని తిరువన్నమలై (అరుణాచలం) దేవాస్థానంతో పాటు శ్రీపురంలోని మహాలక్ష్మి అమ్మవార్ల దేవాలయానికి ప్రత్యేక బస్సు నడిపి, ప్రయాణికుల మన్నలను పొందింది. అదే స్పూర్తితో ఈనెల 27వ తేది శుక్రవారం హుజురాబాద్ ఆర్టిసీ బస్టాండ్ నుండి సెమిలక్సరీ బస్సును హుజురాబాద్, యాదగిరిగుట్ట శ్రీలక్ష్మినర్సింహస్వామి టెంపుల్, భువనగిరి, స్వర్ణగిరి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం, వరంగల్ భద్రకాళి ఆలయానికి ప్రత్యేక యాత్ర బస్సు నడుపుతున్నట్లు డిఎం వి రవీంద్రనాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెద్ధలకు 700రూపాయలు, పిల్లలకు 400 రూపాయలు చెల్లించవల్సి ఉంటుందని ఆయన వెల్లడించారు. టికెట్లు ఆడ్వాన్స్‌గా బుక్ చేసుకునే వారు ఆర్టిసీ అధికారి సెల్ నెంబర్ 97048 33971, 99592 25924, 92471 59553 నెంబర్‌లకు కాల్ చేసి, అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవచ్చని డిఎం వెల్లడించారు. ప్రయాణికులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ విజ్ఞప్తి చేసారు.




# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**



జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని కొత్తపల్లిలో మాజీ జెడ్పిటిసి ఆరుకాల వీరేశలింగం సోదరి గజలే రాజేశ్వరి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతురాలి చిత్రపటానికి పుష్పాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, సుంకరి రమేష్, పొనగంటి మల్లయ్య, పుల్లూరి సదానందం, ఎర్రం సతీష్ రెడ్డి, సాయిని రవి, దేశిని సదానందం, శ్రీపతి నరేష్, మేడిపల్లి రవి, నాగరాజు, ప్రణవ్, సదానందం, శీను, సజ్జు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**-- మడిపల్లిలో....**

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల వజ్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగరం గ్రామ శాఖ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకు సంపత్, అంబాల రాజు, అంబాల చంద్రయ్య, శనిగరపు రవీందర్, రాం సురేష్, సిరిసిల్ల కిషన్, కొలుగూరి చిన్న కల్వల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో నిరసన జరిగింది. అనంతరం వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసులు అక్కడకు చేరుకుని వారికి సర్ధిచెప్పే క్రమంలో ఉద్రిక్తత నెలకొనగా మండల తహాశీల్దార్ సురేష్ హామీ మేరకు స్థానికులు, సిపిఐ నేతలు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యదర్శి కర్రే భిక్షపతి మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నిర్మించి ఏళ్ల గడిచినా ఇళ్ల పంపిణీ చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కమలాపూర్ మండల కేంద్రంలో 320, గూడూరు గ్రామంలో 50, మర్రిపల్లిగూడెం గ్రామంలో 40 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించినప్పటికీ ఇంకా పంపిణీ చేయలేదని, ఇది పేదలను నిరాశకు గురిచేస్తుందని తెలిపారు. ఇళ్ల శిథిలావస్థకు చేరే ప్రమాదం ఉందని, వెంటనే రోడ్లు, మురికి కాలువల నిర్మాణం, ఇళ్లలో కరెంట్, ప్లంబింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వారం రోజుల లోపల అధికారులు స్పష్టత ఇవ్వకపోతే రోజువారీ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పేద ప్రజల సంక్షేమం కోసం సిపిఐ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు నరిగే ఓదెలు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్, కొలుగూరి బాలరాజు, మహేందర్, జేరిపోతుల శిరీష, బొజ్జం లక్ష్మి, మహమ్మద్ షమీమా, బండారి రాధిక, జేరిపోతుల సునీత, రాణి, హారిక, సులుగూరి కల్యాణి తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ సాగుకు అధికారులు రైతులను ఒప్పించాలి

❖ ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం, ఎరువుల లభ్యతపై అధికారులతో రివ్యూ లో జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం, ఎరువుల లభ్యత పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం జిల్లాలో పెంచెందుకు వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఆయిల్‌పామ్ సాగు పట్ల ఆసక్తితో ముందుకు వచ్చిన రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవద్దని,సబ్సిడీ,డ్రిప్ ఏర్పాటు, మొక్కలు నాటడం త్వరితగతిన జరిగిపోవాలని, రైతులకు నాణ్యమైన ఆయిల్‌పామ్ మొక్కలు,రైతులకు సబ్సిడీ త్వరితగతిన అందించాలని అన్నారు. ప్రస్తుత సంవత్సరం 2500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ లక్ష్యం చేరుకునేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 880 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు రైతులు ముందుకు వచ్చారని, వీరికి అవసరమైన మంజూరు ప్రక్రియ త్వరగా అందించాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఆయిల్‌పామ్ పంట దిగుబడి చాలా అద్భుతంగా వస్తుందని, రైతుల వద్ద నుంచి కంపెనీ ప్రతినిధులు కొనుగోలు చేస్తున్నారని, ప్రస్తుత సీజన్ లో 100 ఎకరాల వరకు ఆయిల్‌పామ్ పంట దిగుబడి వస్తుందని అంచనా వేసామని తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ ఛానల్ లలో ఆయిల్ పంప్ పంటలు సాగు చేస్తున్న రైతులకు వస్తున్న ఆదాయం వివరాలతో మంచి ప్రోగ్రామ్ ప్రసారం అయ్యేలా చూడాలని అన్నారు.100 ఎకరాల వరకు ఒకే ష్టేచ్ లో రైతులు ఆయిల్‌పామ్ పంట సాగు చేస్తే కంపెనీ ప్రతినిధులు ఆయిల్ మిల్ ఏర్పాటు చేస్తారని అన్నారు.10 ఎకరాల కంటే ఎక్కువ భూములు ఉన్న రైతులను ముందు టార్గెట్ చేస్తూ వ్యవసాయ విస్తరణ అధికారులు ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారికి లక్ష్యాలను కేటాయించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖకు సూచించారు. వర్షాకాలం లో రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో పెట్టుకోవాలని, ప్రతి మండల కేంద్రం పరిధిలో ఎప్పటికప్పుడు ఎరువుల స్టాక్ వివరాలను పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిమంగళవారం సాయంత్రం 5 గంటలకు రైతువేదిక వద్ద జరిగే రైతు నేస్తం కార్యక్రమానికి కనీసం 300 మంది రైతులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## లయన్స్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంటుకు దరఖాస్తు

**సుల్తానాబాద్,ప్రభాతవార్త:**



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ కు సోమవారం లయన్స్ క్లబ్ సభ్యులు వలస నిలయ,మాటేటి సంజీవ్, మార్కెట్ శ్రీనివాస్ తదితరులు కమిషనర్ కు దరఖాస్తును అందజేశారు.పూసాల గ్రామంలో ప్రజలకు అతి చౌకగా శుద్ధి చేసిన మంచి నీరును అందించే ప్లాంటుకు గతంలో షెడ్డు నిర్మాణం జరిగి ఉన్నది,అట్టి షెడ్డులో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వడం ద్వారా త్వరలో శుద్ధజల ప్లాంటు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

## నిత్యవసర సరుకుల అందజేత


**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రామగుండంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలోని పలు వీధులకు చెందిన నిరుపేద నిస్సహాయ వృద్ధులకు సోమవారం స్థానికులు పల్లికొండ రాజేష్ సూచనలతో భరోసా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు నసీమ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు సోమవారం అందజేశారు. ఎలాంటి ఆపద వచ్చిన అన్ని రకాలుగా అండగా ఉంటామని నిస్సహాయ వృద్ధులకు ధైర్యాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పల్లికొండ రాజేష్‌తో పాటు భరోసా స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ నసీమ, డైరెక్టర్ రబ్బాని,సంఘ సేవకులు జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ధీరజ్ కుమార్ ను సన్మానించిన నాయకులు

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండల తహసిల్దార్ ధీరాజ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన యూత్ నాయకులు ఓదెల మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా వచ్చిన తహసిల్దార్ ధీరజ్ కుమార్ ను వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో యువ నాయకులు రాచర్ల రాకేష్ రాచర్ల రాజేశం గాజుల శివ రఘుపతి రెడ్డి తిప్పారపు రాజు తదితరులు ఉన్నారు.

## విహెచ్‌ఆర్ పౌండేషన్ చేయూత

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రామగుండం కార్పొరేషన్ 8వ డివిజన్‌కి చెందిన నిరుపేద ముస్లిం కుటుంబం సయ్యద్ ఖాసీం లారీ డ్రైవర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనారోగ్యంతో ఇంటికే పరిమితం కాగా, ఆయన కుమార్తె షిఫానా అంజుమ్ వివాహానికి విహెచ్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి ఆదేశాలతో బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎండి.జాహిద్ పాషా ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ ఎన్‌వి రమణారెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను హాజరై యువతి కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డికి యువతి కుటుంబ సభ్యుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుకుంట్ల కృష్ణస్వామి, పొలాడి శ్రీనివాసరావు,డాక్టర్ కరుణాకర్,బోట్ల పోచం,నడిపెల్లి సాయి,అడ్డగట్ల గోపి,సయ్యద్ అక్బర్, నూతి రాజ్‌కుమార్,సజ్జు,ఆరిఫ్, యాకూబ్,కోహెబ్ తదితరులున్నారు.

## నిబంధనలకు విరుద్దంగా లబ్ధిదారుల ఎంపిక

**-దళారీ వ్యవస్థ నుంచి కాపాడండి**

**-బిజెపి అంతర్గాం మండల అధ్యక్షుని వినతి**

**గోదావరిఖని,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ వికాస్ పథకాల లబ్ధిదారులను నిబంధనలకు విరుద్దంగా ఎంపిక చేశారని బిజెపి అంతర్గాం మండల శాఖ బోడకుంట సుభాష్ ఆరోపించారు. అంతర్గాం మండలంలో దళారీ వ్యవస్థ నుంచి కాపాడాలని తహశీల్దార్ తూం రవీందర్ పటేల్‌కు బిజెపి మండల శాఖ బోడకుంట సుభాష్ సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఇది వరకే ఇళ్ళు ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్ళు ప్రొసీడిరగ్ ఇచ్చారని, భూములు ఉన్న వారికే రాజీవ్ వికాస్‌లో ఎంపిక చేశారని పేర్కొన్నారు. ప్రతీ గ్రామంలో ఇలాంటివి జరిగాయని, కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు పథకాలు కేటాయించి అసలైన నిరుపేదలను మోసం చేశారని పేర్కొన్నారు.ప్రభుత్వ నిబంధన మేరకు కాకుండా ఇష్టారాజ్యంగా లబ్ధిదారులను ఎంపిక చేశారని,అదే విధంగా అధికారుల పేరు చెప్పి పథకాలు అమలు అయ్యేలా చూస్తామని అధికారపార్టీ, కొంతమంది ఏజెంట్‌లు నిరక్షరాస్యులైన ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు.పథకాల లబ్ధిదారుల జాబితాను పునఃపరిశీలన చేసి అసలైన పేదవారికీ చెందే విధంగా చూడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అలకుంట మల్లేష్, మండల ఉపాధ్యక్షులు ఆవుల విజయ్పాల్ యాదవ్, తమ్మన్నావేణి, మల్లేష్ యాదవ్, మండల కార్యదర్శి మీడివెల్లి అంజి, బూత్ అధ్యక్షులు బాలసాని సత్యం గౌడ్, మాడ ప్రభాకర్ రెడ్డి, ఆకుల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి శ్యాంప్రసాద్ ముఖర్జీ

**గోదావరిఖని,ప్రభాతవార్త:**



ఒకే దేశంలో రెండు ప్రధానులు,రెండు చిహ్నాలు,రెండు జెండాలు ఉండకూడదని నినాదాన్ని పార్లమెంట్లో లేవనెత్తి భారతదేశంలో ప్రజలను చైతన్యం చేసినటువంటి గొప్ప వ్యక్తి శ్యామ ప్రసాద్ ముఖర్జీ బిజెపి నాయకురాలు సొమారపు లావణ్య అన్నారు.డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ దినోత్సవ సందర్భంగా రామగుండం బిజెపి ఆఫీస్‌లో ఘనంగా నివాళులు అర్పించారు.వారి యొక్క త్యాగాలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా కాశ్మీర్లో హిందువుల కోసం,370 ఆర్టికల్ రద్దు కోసం కూడా పోరాటం చేసిన మొట్టమొదటి వ్యక్తి శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని,వారి జీవితాన్ని దేశానికి త్యాగం చేసి,వారి యొక్క మరణం ఇంకా రహస్యంగానే ఉండడం వల్ల మరి బలిదాన్ దివాస్‌గా వారి యొక్క వర్ధంతిని జరుపుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ సుల్వ లక్ష్మినర్సయ్య, శివాజీ, మహావాది రామన్న,నవీన్,మేడి రాజు,శ్రవణ్, రాజు,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 30 లోగా దరఖాస్తు సమర్పించాలి

**జిల్లాసంక్షేమ అధికారి పి.వేణు గోపాలరావు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

వయో వృద్ధుల డే కేర్ సెంటర్ నిర్వహణకు ఆసక్తి గల వారు జూన్ 30 లోగా దరఖాస్తు సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాలరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపెల్లి జిల్లాలోని వయోవృద్ధుల కోసం డే కేర్ సెంటర్ ను ప్రభుత్వం మంజూరు చేసిందని,పెద్దపల్లి పట్టణంలో డే కేర్ సెంటర్ నిర్వహించడం జరుగుతుందని,దీనిని రిజిస్టర్ అయిన సీనియర్ సిటిజన్ అసోసియేషన్లకు అప్పగిస్తామని, 100 శాతం ప్రభుత్వ నిధులు మంజూరు చేస్తుందని అన్నారు.డే కేర్ సెంటర్ నిర్వహణ సామర్థం ఆసక్తిగల సీనియర్ సిటిజన్ అసోసియేషన్స్ జూన్ 30 సాయంత్రం ఐదు గంటల లోగా జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం నందు తమ దరఖాస్తులను సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆప్ ప్రకటనలో పేర్కొన్నారు.

## అంగన్ వాడి పిల్లలకు పుస్తకాలు పలకల పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోనిరాగంపేట అంగన్వాడీ పాఠశాల పిల్లలకు రాగంపేట ఆర్యవైశ్య అసోసియేషన్ అధ్యక్షులు, హనుమాన్ టెంపుల్ చైర్మన్ నలుమాచు రాధా మనోహర్ పదకొండవ ప్రపంచ యోగ దినోత్సవ సందర్భంగా పిల్లలకు ముప్పై రాత పుస్తకాలు పిల్లల ఆరోగ్యం కోసం పల్లి చిక్కీ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అలాగే అయేషా బేగం పిల్లలకు ముప్పై రాత పలకలు,ఆల్మరాను అందించారు. రాధ మనోహర్ మాట్లాడుతూ ఈ వస్తువులను ఉపయోగించుకొని విద్యార్థులు ఉన్నతంగా ఎదగగాలని ఆకాంక్షించారు. అంగన్వాడీ ఉపాధ్యాయునిబొడ్ల సరోజ విద్యార్థులు ఉన్నతంగా ఉంటే దేశం అంత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ ఉపాధ్యాలు, తల్లిదండ్రులు లక్ష్మి, అనసూర్య, విజయ, శారద పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కావద్దు:ఎక్సైజ్ రూరల్ సిఐ ఎస్ అశోక్ కుమార్

చొప్పదండి ప్రభాతవార్త,



విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ సిఐఎస్ అశోక్ కుమార్ అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆంటీ డ్రగ్ అవేర్నెస్ వారోత్సవాలు!! 2025 లో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడాలి. ప్రధానోపాధ్యాయులు పైడిపల్లి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతనఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు చొప్పదండి మండల విద్యాధికారి పి.మోహన్ ఏ.సంపత్ చైల్డ్ హెల్ప్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కాన్షియస్ క్లబ్ ఇన్చార్జ్ కానిగంటి రాజమోళి గారు మరియు పాఠశాల ఉపాధ్యాయులు హరిత, వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, ఉమాదేవి , ప్రార్థన, అనిత, లక్ష్మి, చంద్రశేఖర్, కిషన్, మీనాక్షి, సిఆర్పి అశోక్, పాఠశాల సిబ్బంది విజయలక్ష్మి ,విజయ, విద్యార్థులు పాల్గొన్నారు

## ఈనెల 26న ద్విచక్ర వాహనాల వేలం

ఎక్సైజ్ రూరల్ సీఐ అశోక్ కుమార్

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త,** ఈనెల 26న ద్విచక్ర వాహనాల వేళలను నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ రూరల్ ప్రొబిషనరీ అండ్ ఎక్సైజ్ సిఐ అశోక్ కుమార్ తెలిపారు ఎక్సైజ్ శాఖ జరిపిన దాడుల్లో పట్టుబడిన టీవీఎస్ ఎక్సెల్ రెండు వాహనాలను ఈనెల 26న ఉదయం 9 గంటలకు వేలం వేస్తున్నట్లు తెలిపారు అవసరం ఉన్నవారు వేలంలో పాల్గొనాలని కోరారు భగత్ నగర్ లోని తమ ఎక్సైజ్ కార్యాలయంలో వేలం ఉంటుందని తెలిపారు

## మత్తు పదార్థాల పట్ల విద్యార్థులకు అవగాహన ఉండాలి

-- ఎక్సైజ్ ఎస్ఐ వినోద్ కుమార్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:** యువతకు, విద్యార్థులకు మత్తు పదార్థాల పట్ల అవగాహన కలిగి ఉండాలని హుజురాబాద్ ఎక్సైజ్ ఎస్ఐ తమ్మిశెట్టి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని న్యూ శాతవాహన హైస్కూల్ లో అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని, వాటి వల్ల అనేక దుష్పలితాలు ఉన్నాయని అన్నారు. మత్తు పదార్థాలు అలవాటు చేసుకోవడం వల్ల జీవితాలు నాశనం అవుతాయని అన్నారు. మంచి భవిష్యత్తు నాశనం అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ సమితి సభ్యుడు రమేష్, పాఠశాల కరస్పాండెంట్ వకులాభరణం వెంకటేశ్వర్లు, పరాంకుశం కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు సతీష్, రమ, షాహిన్, కుమారి, రాజయ్య, పోలీస్ కానిస్టేబుళ్ల తదితరులు పాల్గొన్నారు.

## మల్యాలలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలో సోమవారం బిజెపి ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు హాజరయ్యారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 370 ఆర్టికల్ దేశ అభివృద్ధికి ఆటంకమని, అట్టి దాని రద్దు కోసం పోరాడిన మహనీయుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని పేర్కొన్నారు, కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశంతో పాటు బూతు అధ్యక్షులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించాలి

జిల్లా అదనపు వైద్యాధికారి సుధా రాజేంద్ర



**చొప్పదండి ప్రభాతవార్త,** పలు రకాలైన వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలను ప్రతి ఒక్కరు తీసుకోవాలని జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ సుధా రాజేంద్ర అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో సంయుక్త వ్యాధుల నివారణ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు ఎయిడ్స్ వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు టిబి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు బీపీ షుగర్ ను నియంత్రించుకునేలా మందులను వాడాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిటిసి ఓ డాక్టర్ రవీందర్ రెడ్డి మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన డాక్టర్ సమీనా జబ్రి ఆసుపత్రి సి హెచ్ ఓ వెంకటస్వామి సూపర్వైజర్ జి శ్రీదేవి హెల్త్ అసిస్టెంట్ పి నారాయణరెడ్డి ఏఎన్ఎంపలువురు ఆశ వర్కర్లు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ దివాస్

చొప్పదండి ప్రభాతవార్త,



డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ ను ఘనంగా నిర్వహించారు సందర్భంగా ఆర్మకొండ గ్రామంలో 134వ బూతులో బూత్ అధ్యక్షులు దామెర మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ వాసాల రమేష్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మొగిలి మహేష్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి కుక్కల అంజయ్య, చీకట్ల శ్రీకాంత్ తాళ్లపల్లి రవి కుక్కల అంజయ్య జక్కుల అంజయ్య మొగిలి శంకర్ హరినాద్ రెడ్డి ,ఇరుకుల రాజు ,బండారి వెంకటేష్, దూస చిరంజీవి, ఆవుల రామచంద్రం, కడారి అనిల్ కుమార్, తమ్మిడి రాజు పాల్గొన్నారు

## యువత సన్మార్గంలో ప్రయాణిస్తే ఉజ్వల భవిష్యత్తుఎస్సై నరేష్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** నేటి నవీన నాగరికత యుగములో యువత సన్మార్గంలో ప్రయాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి యువతకు సూచించారు ఈ మేరకు ముందస్తుగా ప్రపంచ మార్గద్రవ్యాల దినోత్సవం ను నిర్వహించి ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటి ఆయన మాట్లాడారు రాష్ట్రాన్ని మారక ద్రవ్య రాష్ట్రంగా మార్చాలని సంకల్పంతో కార్యాచరణను ప్రకటించారని అన్నారు విద్యార్థులు యువత భాగస్వాములై మార్గద్రవ్యాల నిర్మూలనకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు మీ మనసును బాగు చేసుకోండి ఒక చెట్టును నాటండి మారకద్రవ్యాలకు నో అని చెప్పండి అంటూ యువతకు సూచించారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వేణు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త




## తప్పిపోయిన బాలుడు ని అప్పగించిన పోలీసులు

మల్యాల, ప్రభాతవార్త




ప్రముఖపుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధి లో సోమవారం సిద్దిపేట జిల్లా గోవర్ధనగిరి గ్రామానికి చెందిన నంద రమేష్ దంపతులు వచ్చి స్వామి వారిని దర్శనం చేసుకున్న తర్వాత తన వెంట ఉన్న కుమారుడు కిషోర్(5) తప్పిపోగా, అక్కడే పోలీస్ చెక్ పోస్ట్ సిబ్బందికి సమాచారం అందించారు, ఈ మేరకు హోంగార్డులు రాజమోళి విష్ణువులు చెక్ పోస్ట్ నుండి నుండి వై జంక్షన్ వరకు బాలుడు కోసం గాలించగా పార్కింగ్ స్థలం వద్ద ఏడ్చుకుంటూ కనిపించినట్లు, వెంటనే బాలుడు తల్లిదండ్రులకు కిషోర్ ను అప్పగించినట్లు ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ తెలిపారు

## విద్యార్థులు డ్రగ్స్ బారినపడి జీవితాలు నాశనం చేసుకోవద్దు

మల్యాల, ప్రభాతవార్త




విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ బారినపడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని మల్యాల సిఐ నీలం రవి, మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ కోరారు, సోమవారం మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహమ్మారి డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు, డ్రగ్స్ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ కి తెలియజేయాలని వివరించారు, కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శివరామకృష్ణ పాల్గొన్నారు

## చిన్ననాటి బడికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేయూత

విద్యా వాలంటీర్ల నియంకానికి సహకారం

కలెక్టర్ తో మాట్లాడి సమస్య తీర్చాలని కోరిన ఎమ్మెల్యే



**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తాను చిన్న నాడు చదువుకున్న, ఎల్లారెడ్డిపేట మండల పరిధిలోని తన స్వగ్రామ మైన కోరుట్ల పేటలోని ప్రాథమి కోన్నత పాఠశాలను సోమవారం సందర్శించారు. పాఠశాలకు సంబంధించిన పలు అంశాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ఉపాధ్యాయుల కొరత ఉందని తెలుసుకొని విద్యా వాలంటరీ కోసం నెల నెల 6వేల రూపాయలను తాను సొంతంగా చెల్లిస్తానని తెలిపారు.ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం కృషి చేస్తానని తెలుపుతూ విద్యా సంబంధిత అధికారితో ఫోన్లో మాట్లాడారు. పాఠశాల అభివృద్ధికి సంబంధించిన అంశంపై కూడా జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను చిన్ననాడు చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తన వంతుగా అన్ని విధాలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించి, ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తాను చిన్ననాడు గడిపిన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు చిన్ననాటి స్నేహితులతో అను భూతులను పంచుకున్నారు గ్రామస్తులు ఎమ్మెల్యేను ప్రత్యేకంగా అభినందించారు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు

## హిందూ మనోభావాలను దెబ్బతీసే చర్యలు తగవు

వేములవాడ, (ప్రభాతవార్త).

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అభివృద్ధి పనుల పేరిట హిందూ మనోభావాలను దెబ్బతీసే చర్యలు తగవని హిందూ జేఏసీ నాయకులు పేర్కొన్నారు. హిందూ దేవీ దేవతల విగ్రహాలను తొలగించి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బ తీసే చర్యలు చేపట్టవద్దని హిందూ జేఏసీ ప్రతినిధులు సోమవారం హైదరాబాద్‌లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఆలయంలో జరుగుతున్న కాంట్రాక్ట్ పనులు హిందులకే అప్పగించాలని, అన్యమతస్తులకు చెందిన కట్టడాలను తొలగించి వేరే ప్రదేశంలో ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ఆలయ పవిత్రతకు భంగం కలిగించేలా మార్పులు చేయకూడదని, ఆలయ పౌరాణికత, హిందూ సంప్రదాయాలు కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, భక్తుల విశ్వాసాన్ని అపహాస్యం చేసే చర్యలను సహించమని వారు స్పష్టం చేశారు. వినతి అందజేసిన వారిలో జెఏసి అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మదన్ గుప్తా, గడప కిషోర్ రావు, నామాల శేఖర్, పల్లెల శేఖర్, జితేందర్ రెడ్డి తదితరులున్నారు.

## ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

వేములవాడ, (ప్రభాతవార్త):



బిజెపి పట్టణ పార్టీ కార్యాలయంలో వేములవాడ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ అధ్యక్షుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ స్మృతి దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు అనే చట్టాన్ని తిరస్కరించి, అఖండ భారత దేశం కోసం తన జీవితాన్ని అర్పించిన పుణ్యాత్ముడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ కిష్టస్వామి, రేగుల రాజ్‌కుమార్, కట్కం శ్రీనివాస్, అన్నం నర్సయ్య, కోల మారుతి, మామిండ్ల లక్ష్మీరాజం, ముదాం శంకర్, గుంటి కనకయ్య, జవ్వాజి శేఖర్, సగ్గు రాహుల్, కీసర యశ్వంత్ తదితరులున్నారు.

## చందుర్తిలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

చందుర్తి - (ప్రభాత వార్త):

చందుర్తి మండల కేంద్రంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను మండల బిజెపి నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పేరుక గంగరాజు, చింతకుంట గంగాధర్, పేరుక రంజిత్, రాజశేఖర్, చింత కుంట సాగర్, మల్లేశం, దేవయ్య, తిరుమల్ రెడ్డి, మహేష్, తిరుపతి, జీవన్, అల్లం శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం : ఎస్ఐ మోతీరాం

రుద్రంగి (ప్రభాత వార్త):

చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎస్ఐ మోతీరాం అన్నారు. డగ్స్ వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా రుద్రంగి మండల కేంద్రంలోని నూతనంగా మంజూరైన పోలీస్ స్టేషన్ నిర్మించే స్థలంలో స్థానిక ఎస్ఐ మోతీరాం, పోలీస్ సిబ్బంది, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ. స్వచ్ఛ మైన, ఆహ్లాదకరమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. భూ మండలంపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడ తాయన్నారు.



## చందుర్తి ఎంపీడీవో గా రాధ

చందుర్తి జూన్ : 23 ప్రభాత వార్త:



చందుర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా ఎల్. రాధ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్ డిఆర్డిఏ కార్యాలయంలో విధులు నిర్వహించిన రాధా ఎంపీడీవోగా బదిలీపై వచ్చారు. చందుర్తి ఇన్చార్జి ఎంపీడీవోగా పనిచేస్తున్న ప్రదీప్ కుమార్ నుండి బాధ్యతలు చేపట్టారు. కార్యాలయ సిబ్బంది రమాదేవి, శరణ్య ఉపాధి హామీ ఏపీవో రాజయ్య సిబ్బంది స్వాగతం పలికారు.

## అధైర్య పడవద్దు అండగా ఉంటా

### -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్-(ప్రభాతవార్త):



వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలో సోమవారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగి మాజీ సర్పంచ్ గొర్రె రాజవ్వ మైసయ్య ఇల్లు దగ్ధం కాగ విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దగ్ధం అయిన ఇల్లును పరిశీలించారు..ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు..సెస్ అధికారులతో, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తక్షణ సహాయం కింద పరిహారం అందజేయాల్సిందిగా సూచించారు..నిత్యావసర వస్తువులు బాధిత కుటుంబానికి అందజేశారు.. వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు..ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని ప్రభుత్వం తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు..

## ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

ప్రభాత వార్త కోనరావుపేట:



కోనరావుపేట మండల కేంద్రంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ మాట్లాడుతూ గొప్ప దేశభక్తుడు, దూరదృష్టి గల నాయకుడు, విద్యావేత్త, జనసంఘ్ వ్యవస్థాపకుడు, మనందరికీ స్ఫూర్తిదాయకమైన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశంలో ఖిరెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులుఖి అనే చట్టాన్ని తిరస్కరించి, అఖండ భారతదేశం కోసం 1953 జూన్ 23న తన జీవితాన్ని అర్పించిన పుణ్యాత్ముడు ఖిఒకే జెండా, ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధానిఖి లక్ష్యం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన భరతమాత ముద్దుబిడ్డ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ స్వప్నం నేడు ప్రధాని మోదీ నేతృత్వంలో ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా సాకారం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు పురుషోత్తరావు. జింక వెంకటి.డాక్టర్ మల్లయ్య. ముష్ఠ శ్రీనివాస్ గౌడ్ .చింతల పార్శారాములు.చీకటి మధు.కస సురేష్.నోముల భాస్కర్.లంబ వేణు.కడర్ల వికాస్.ఎక్కలదేవి జెలెందర్. లంబ ప్రశాంత్.మల్లవేని విజయ్.సాయికృష్ణ.ఆంజనేయులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు

చందుర్తి జూన్ 23 ప్రభాతవార్త మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు,చందుర్తి పోలీస్ స్టేషన్ ఆవరణంలో మాదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాన్ని పురస్కరించుకొని హరితహారం కార్యక్రమంలో భాగంగా సోమవారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై జిల్లెల రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ పరిసరాల్లో మొక్కలు నాటారు, ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ లో మొక్కలు నాటడం జరిగిందన్నారు, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు వారోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## వేములవాడ నంది కమాన్ వద్ద డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో వేములవాడ నంది కమాన్ చౌరస్తాలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అర్బన్ బిజెపి అధ్యక్షులు శేఖర్ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఒకే దేశం ఒకే జెండా ఒకే రాజ్యాంగం అనే నినాదంతో తన ప్రాణాలను అఖండ భారత దేశం కొరకు అర్పించారని, ఆయన దేశం కోసం చేసిన త్యాగాలను గుర్తు చేశారు. అనంతరం భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు నంది కమాన్ చౌరస్తా వద్ద ముఖర్జీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి ప్రశాంత్, నర్సింగోజు శంకర్, గుండాకర్ల లక్ష్మణ్, గోనె భాస్కర్ సంతోష్ యాదవ్, చల్ల నరసయ్య, తిప్పర వేణి రాజు, జింక శ్రీనివాస్, ఎర్రగోకుల రమేష్ సంజీవరెడ్డి తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రైవేటు పాఠశాల వ్యానుల అడ్డగింత

◆ 25 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరిక

చందుర్తి జూన్ 23 ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడంలో భాగంగా చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ప్రైవేటు పాఠశాల వాహనాలను సోమవారం గ్రామస్తులు, ఉపాధ్యాయులు అడ్డుకున్నారు, గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి గ్రామస్తులతో కలిసి ప్రణాళిక రూపొందించారు, సోమవారం ఉదయం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు గ్రామస్తులతో ఉపాధ్యాయులు సమావేశమై ప్రైవేట్ వాహనాలను అడ్డుకున్నారు, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని, అర్హత కల ఉపాధ్యాయులు ఉన్నారని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ ప్రధానోపాధ్యాయులు ఆనంద రెడ్డి,అనిల్ రావు ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సమావేశమై వేములవాడ, బావుసాయి పేట గ్రామాలకు వెళుతున్న పాఠశాల వ్యాన్లను అడ్డుకొని 25 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు, గ్రామంలోని తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కటకం మల్లేశం, నాయకులు మునీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు భాను ప్రకాష్, మహేష్,కమలాకర్, భూపతి, శైలజ, శ్రీధర్, వనిత అంగన్వాడి ఉపాధ్యాయులు బుర్ర రేణుక, స్వాత పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే వారిని వీధి కుక్కలనటం అవివేకమే జేబీఎస్ స్కూల్‌ను వెంటనే ప్రారంభించండి

జేబీఎస్ స్కూల్‌ను వెంటనే ప్రారంభించండి

♦ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని,ప్రభాతవార్త:

మంథని ప్రాంతాన్ని విజ్ఞాన కేంద్రంగా తీర్చి దిద్దుతామంటే ఏంటో మంత్రి శ్రీధర్‌బాబు జవాబు చెప్పాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు.సోమవారం మంథని పట్టణంలో అసంపూర్తిగా నిలిచిపోయిన జేబీఎస్ బాలుర పాఠశాలను ఆయన సందర్శించి పరిశీలనచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మంథని ప్రాంతాన్ని విజ్ఞానకేంద్రం గా ముందుకు తీసుకెళ్లడమే నా అడుగు నా ఆలోచన మంత్రి శ్రీధర్‌బాబు అన్నాడని,పిచ్చి కుక్కల్లా మొరిగే వాళ్ల కోసం కాదంటూ మాట్లాడాడని ఆయన తెలిపారు. మంథని నియోజకవర్గంలో దాదాపు 80వేల మంది చైతన్య వంతులయ్యారని,అందులో 72వేల మంది తనకు ఓట్లు వేయగా బీజేపీ, బీఎస్పీలకు మిగతావాళ్లు ఓట్లు వేశారనే విషయాన్ని గుర్తించాలన్నారు. ప్రభుత్వాన్ని, పాలకులను ప్రశ్నించే వారిని వీధుకుక్కలంటూ మాట్లాడటం అవివేకానికి నిదర్శనమన్నారు.



మంత్రి తన ఉపన్యాసాల్లో మంథనికి స్కూళ్లను, కళాశాలలను తీసుకోచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నారని, మంథనికి తీసుకువచ్చిన జేఎన్‌టీయూ, ఐఐటీలతో మంథని విద్యార్థులకు ఏంప్రయోజనం చేకూరుతుందని ఆలోచన చేయాలన్నారు. జేఎన్‌టీయూ,ఐఐటీల్లో కౌన్సిలింగ్ జరిగితే ఎక్కడెక్కడో విద్యార్థులు వచ్చి చదువుకుంటారే తప్ప మంథని విద్యార్థులకు ప్రత్యేక కోటా ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మనఊరు-మనబడి కార్యక్రమం ద్వారా జేబీఎస్ స్కూల్‌కు బిల్డింగ్ మంజూరీ చేయించి నిర్మాణం పూర్తి చేయించామని, అయితే ఈ బిల్డింగ్‌కు రంగులు వేసి బాత్‌రూం, ప్రహరీ గోడను నిర్మించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడంలో మంత్రి విఫలం అయ్యారని అన్నారు. మంథని నడిబొడ్డున ఉన్న జేబీఎస్‌ను వినియోగంలోకి తీసుకురాలేని వాళ్లు ఈ ప్రాంతాన్ని విజ్ఞాన కేంద్రాలుగా ఎలా తీర్చిదిద్దుతారని ఆయన ప్రశ్నించారు.మంత్రిగా అయి 17 నెలల కాలంలో రెండు అకాడమిక్ సంవత్సరాలు వచ్చాయని,ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలు ప్రారంభమై పది రోజులు గడుస్తున్నా కనీసం చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు.ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు కుమార్, శంకర్ లాల్, కాయేత సమ్మయ్య, పినగానీ రాజమల్లు, పుప్పాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## లోకాయుక్త లో విచారణ కు వచ్చిన మంథని కేసులు

మంథని,ప్రభాతవార్త:



మంథని మండలంలోని సూరయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ని సర్వే నంబర్ 329/ఏ1 లో అనుమతి లేని వెంచర్ లో చేసిన నిర్మాణం పై 2022 లో లోకాయుక్తకు చేసిన ఫిర్యాదు ,అదే విధంగా మంథని మండలం లోని పలు గ్రామ పంచాయతీల్లో జరిగిన ఉపాధి హామీ పథకం లోని అక్రమాలపై 2021 లో చేసిన ఫిర్యాదు పై సోమవారం లోకాయుక్త లో విచారణకు వచ్చినట్లు ఫిర్యాదు దారుడు హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ తెలిపారు. చాలా రోజులుగా పెండిం గ్ లో ఉన్న ఈ కేసుల పై ఈరోజు విచారణ జరుగగా రెండు కేసుల్లోను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ తో పాటు డిపిఓ ఇచ్చిన నివేదికలపై అభ్యంతరాలు తెలుపుటకు తన న్యాయ వాది కొంగల మోహన్‌గౌడ్ వకాలత్ వేసి కౌంటర్ కోసం గడువుతీసుకున్నట్లు అయన తెలిపారు.

## డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి : ఎస్సై రమేష్

**100** మొక్కలు నాటిన విద్యార్థులు

ఓదెల,ప్రభాతవార్త :



విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు. మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా హెల్ యువర్ మైండ్ అండ్ ప్లాంట్ ఏ ట్రీ సే నో టు డ్రగ్స్ అనే నినాదం తో ఎస్సై దికొండ రమేష్ ఆధ్వర్యంలో సోమవారం ఓదెల మండలంలోని పొత్కపల్లి జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో 100 మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి మత్తుపదార్థాల నియంత్రణ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని,విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని,ఉన్నత లక్ష్యాలకు చేరుకుని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు. మీ చుట్టూ ప్రక్కల ప్రాంతం లో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే పోలీస్ దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం అందించిన వివరణ గోప్యంగా ఉంచబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై దీకొండ రమేష్ ఏఎస్ఐ లక్ష్మీరాజం, రైటర్ కె, రాజు, కానిస్టేబుల్స్ రాజేందర్, శివ శివ శంకర్,రాము, రజిత, ధనలక్ష్మి, ఉపాధ్యాయులు అమృత కిషోర్,ఇట్టం శ్రీనివాస్,హరికృష్ణ,రవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షం పడాలని చిన్నయ్య పెద్దయ్య కు మొక్కలు

ఊరేగింపుగా బయలుదేరిన రైతులు

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో సమృద్ధిగా వర్షాలు పడాలని డప్పు చప్పుల మధ్యలో పెద్ద ఎత్తున ఊరేగింపుగా రైతులు బయలుదేరి చిన్నయ్య పెద్దయ్యకు ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురుసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని రైతులు గ్రామంలో బొడ్రాయి భూలక్ష్మి మా లక్ష్మికి బిందెలతో నీళ్లు పోశారు అలాగే పెద్దమ్మతల్లి నీళ్లు పోసి అదేవిధంగా పోచమ్మ తల్లికి నీళ్లు పోసి పూజలు చేశారు గ్రామ శివారులోని గుట్ట వద్ద ఉన్న చిన్నయ్య పెద్దయ్య లకు మొక్కలు చెల్లించి పూజలు చేశారు ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి మాట్లాడుతూ వర్షాలు పడక రైతులు ప్రజలు ఆందోళన చెందుతున్నారని వర్షాలు కురువకపోతే పంటలు పండకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని భూలక్ష్మి మా లక్ష్మి బొడ్రాయికి, పెద్దమ్మ తల్లికి ,పోచమ్మ తల్లికి, చిన్నయ్య పెద్దయ్యకు ప్రత్యేక పూజలు చేసి బాగా వర్షాలు కురిసి పంటలు పండాలని వేడుకున్నారు అలాగే గ్రామ రైతులు ప్రజలు చిన్నయ్య పెద్దయ్య దేవునికి మొక్కులు చెల్లించుకున్నా రు ఈ కార్యక్రమంలో ఇండ్ల సమ్మయ్య లలిచెట్టి తిరుపతి రామినేని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండిరగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య పరీక్షలు విశేష స్పందన

రామగిరి,ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, రేకుర్తి కంటి హాస్పిటల్ కరీంనగర్ సంయుక్త ఆధ్వర్యంలో కల్వచర్ల గ్రామ పరిధిలోని గోకుల్ నగర్ నందు యాదవ సంఘం భవనం లో డైరెక్టర్ లు గంట వెంకటరమణ రెడ్డి, డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ సహకారంతో కంటి వైద్య శిబిరం సోమవారం ఏర్పాటు చేశారు.ఇందులో 55 మంది పాల్గొనగా టెక్నీషియన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి 25 మందిని ఆపరేషన్ కోసం ఎంపిక చేయగా వారికి ఉచిత బస్ సౌకర్యం కల్పించి కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని , భవిష్యత్తులో మరిన్ని ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించిన లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ చారిటబుల్ డాక్టర్ భాస్కర్ మడేకర్, ఐ హాస్పిటల్ రేకుర్తి వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారానికి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కళాధర్ రెడ్డి,డైరెక్టర్ మేకల మారుతి యాదవ్,క్లబ్ సభ్యులు పరంకుశం శ్రీనివాస చారి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం ఆపాలి

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దేశాలు జరుపుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని, శాంతిని నెలకొల్పాలని సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని పార్టీ ఆఫీసు నుంచి ర్యాలీగా వెళ్లి మెయిన్ చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.ముఖ్య అతిథిగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య హాజరై మాట్లాడుతు ఇరాన్ దేశంలో రసాయనిక ఆయుధాలు తయారు చేస్తున్నారని, అదే విధంగా అణ్వాయుధాలు తయారు చేస్తున్నారని ఆరోపణలు మోపి ఇజ్రాయెల్ ఇరాన్‌పై ఎలాంటి హెచ్చరిక లేకుండా బాంబులతో దాడులు చేశారని అన్నారు.అమెరికా దేశం ఇరాన్‌లో అణ్వాయుధాలు ఉన్నాయో లేవో తెలుసుకోవడానికి సర్వే చేయిస్తే అలాంటిది ఏం లేదని సర్వే రిపోర్ట్ ఇచ్చారని ఆయన అన్నారు. అయినప్పటికీ అమెరికా ఇరాన్‌పై ఇజ్రాయెల్‌తో కలిసి యుద్ధం చేయడం సిగ్గుచేటని అన్నారు.కానీ మొదట అణ్వాయుధాలు తయారు చేసిన దేశం అమెరికా దేశం అని, అంతే కాకుండా హిరోషిమా, నాగసాకి మీద దాడి చేసింది అమెరికా దేశం అని అన్నారు. మరో అడుగు ముందుకేసి ఇరాన్ అధ్యక్షులు యుద్ధం ఆపి చర్చలకు రాకపోతే ఇరాన్ అధ్యక్షులును చంపేస్తామని అమెరికా అధ్యక్షులు ట్రంపు నిస్సిగ్గగా మాట్లాడం సిగ్గుచేటని అన్నారు. యుద్ధం మొదలు పెట్టింది ఇజ్రాయెల్ దేశం అయితే ఆ దేశాన్ని మరింత ప్రోత్సహించేలా ఉందని అన్నారు. అంతే కాకుండా ఈ మధ్య భారత్ పాకిస్థాన్ యుద్ధం జరుగుతున్న సందర్భంలో కూడా నేనే యుద్ధాన్ని ఆపానని ట్రంప్ చెప్పడం, అందుకు దాన్ని మోడీ వ్యతిరేకించక పోవడంపైగా అమెరికాదేశం నుండి వస్తువుల దిగుమతిపై ఎలాంటి సుంకాలు విధించవద్దని అమెరికా దేశ అధ్యక్షులు హెచ్చరించిన మోడీ మోనంగా ఎందుకు ఉండాలని అన్నారు. అదేవిధంగా ఇప్పటికైనా మోడీ అమెరికా సామ్రాజ్యవాదానికి దాసోహం అవుతారా లేక ప్రపంచ శాంతికి అనుకూలంగా ఉంటారా తేల్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.ముత్యంరావు, వేల్పుల కుమారస్వామి, ఎ.మహేశ్వరి, ఎం.రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు గణేష్,కొమురయ్య, జ్యోతి, బిక్షపతి, రవీందర్, శైలజ, నాయకులు నర్సయ్య, రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి, నాగమణి, శివకుమార్, అరవింద్, బిక్షపతి, సమ్మక్క, అనూష, నర్సింగరావు, రమ, లింగయ్య, వెంకటస్వామి, భాస్కర్, మల్లేష్, సందీప్, శ్రవణ్, సారయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడుసురుగు శ్రీనివాస్ మాదిగ

గొల్లపల్లి, ప్రభాతవార్త :

ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జులై 7 వ తేదిన మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ గద్దెలను నిర్మించి జెండాలను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నురుగు శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ గొల్లపల్లి మండల అధ్యక్షుడు చెవులమద్ది రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జెండా గద్దె నిర్మాణ స్థలాన్ని స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి జిల్లా అధ్యక్షుడు నురుగు శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చొరవతోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నారుల కోసం చేసిన పోరాటం వల్లనే ఆరోగ్య శ్రీ పథకం ప్రారంభించారన్నారు. మందకృష్ణ పోరాట వల్లనే ప్రభుత్వం వికలాంగుల పెన్షన్లు మంజూరు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన కుటుంబాలకు అండగా నిలిచారని. భారతదేశంలో ఉన్న అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం కోసం మరో పోరాటానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ శ్రీకారం చుట్టారని అన్నారు.



ఈకార్యక్రమంలోఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు ముల్కల శ్రీనివాస్ ,జిల్లా నాయకులు బోలే అనిల్,జగిత్యాల నియోజకవర్గ కో ఇంచార్జి పొడేటి సునీల్ ,మండల అధికార ప్రతినిధి మ్యాక స్వామి ,మండల ప్రధాన కార్యదర్శి మనల నరేష్, ఇస్రాజ్ పెల్లి మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్,మాజీ ఎంపిటిసి తూర్పాటి రవి,కనుక నవీన్, మండల ఉపాధ్యక్షులు చిర్ర మల్లేష్, ఇస్రాజ్ పల్లె గ్రామ అధ్యక్షులు చిర్ర రాజు,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

వెల్గటూర్ ప్రభాతవార్త 23:



మండలంలోని చెగ్యాం గ్రామంలో సోమవారం డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా వారి చిత్రపటానికి బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో పూలమాలలతో చిత్రపటానికి నివాళులు అర్పించినారు, నరేంద్ర మోడీ 11 సంవత్సరాల ప్రధానమంత్రిగా పూర్తి చేసుకున్న సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లాస్థాయి పార్టీ ఆదేశాల మేరకు ప్రతి బూతులో 11 మొక్కలు నాటడం జరిగింది, ఈ కార్యక్రమంలో వెల్గటూర్ బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గోపతి జనార్దన్ పార్టీ సీనియర్ నాయకులు దానిశెట్టి సత్తన్న దేశ్ముఖ శివన్న శ్యాంసుందర్ సతీష్ తిరుపతిరెడ్డి కుమార లక్ష్మన్న మునిమడుగుల భూమేష్ జక్కుల మహేష్ దుప్పటి కిరణ్ కుమార్ రామగిరి రాజు కూనారపు సతీష్ చల్ల శ్రీనివాస్ పాండు మల్లేష్ తదితరులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ దినోత్సవాన్ని గొల్లపల్లి బిజెపి మండల అధ్యక్షుడు చెవులమద్ది శేఖర్ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు.మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ దేశం నుంచి కాశ్మీర్ను విడదీసేందుకు ఉన్న ఆర్టికల్ 370 రద్దు కోసం 1953లోనే శ్యాంప్రసాద్ ముఖర్జీ పోరాడారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కట్ట మహేష్,సింహాచలం సత్యం,మొసలి కొమురయ్య,, మండల ఉపాధ్యక్షులు. కట్ట క్రాంతి, మండల ప్రధాన కార్యదర్శులు. లక్కాకుల వెంకటేష్ గారు, దూస ప్రశాంత్,ముత్యాల స్వామి,కార్యదర్శులు సిద్దుల రాజేష్,మండల కోశాధికారి భీమ జలపతి,పట్టణ అధ్యక్షులు. సంగం కళ్యాణ్ ,నాయకులు గుంటుకుల జగదీష్,ఎదలాపురం సాయికుమార్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెగడపల్లిలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో బిజెపి నాయకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతినీ అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నరేంద్రమోడీ పదకొండు సంవత్సరాల పాల నను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.అనంతరం మండల కేంద్రంలో గల బీరప్ప గుడి ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ గంగుల కొమురెల్లి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యు రాలు చింతకింది అనసూర్య,ప్రధాన కార్యదర్శులు, కొత్తూరి బాబు, షేర్ అంజన్న, నాయకులు పెంట నరేందర్,కాకర్ల సతీష్,తడగొండ అంజన్న, కాసెట్టి రాజు, భోగ లతీష్,మిట్టపల్లి రాజేశ్వర్ రెడ్డి, మన్నే రమేష్, పోరెడ్డి మల్లేష్, నిఖిల్ గౌడ్, బీరయ్య చింతకింది రఘు, బైరా హరీష్, ఉప్పులేటి రమేష్, తిరుమల్ రెడ్డి, నందగిరి అనిల్, శంకరయ్య తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రిజర్వేషన్ల చట్ట భద్రత కల్పించి ఎన్నికలు నిర్వహించాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవరాం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



బీసీ ల 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్రత కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల ను నిర్వహించాలని బీసీ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఒరగంటి భార్గవరామ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కులగనన చేసి బీసీల మన్ననలు పొందారన్నారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధమవుతున్న దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 60 శాతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్రత కల్పించిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని అలా చేయని పక్షంలో బీసీలను అవమానపరిచినట్లు లేనని అన్నారు.అలా చేయని పక్షంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ,రాష్ట్ర కార్యనిర్వహాక అధ్యక్షుడు కులుకచెర్ల శ్రీనివాస్ ల నాయకత్వం లో మహా ఉద్యమం చేస్తామన్నారు. 2028లో రాజ్యాధికారం లక్ష్యంగా బీసీ సంఘాలు ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్తామని తెలంగాణ రాష్ట్రంలో బీసీలను ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై ముందుకు వెళ్లాలని కోరారు.

# ధర్మపురి వార్త



## అంబారిపేటలో టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలోనీ అంబారిపేట గ్రామంలో టీబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా (ఇంటిగ్రేటెడ్ )సమీకృత పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి విచ్చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీబి,లెప్రసీ హెచ్ఐవి,హైపర్ టెన్షన్ డయాబెటిస్,లకు సంబంధించిన స్క్రీనింగ్ పరీక్షలు ,నమూనాలు సేకరించి మందులు ఇవ్వడం జరిగింది,అనంతరం వారు మాట్లాడుతూ టీబీ ముక్త్ భారత్ అభియాన్, భారతదేశం నుండి క్షయవ్యాధిని నిర్మూలించే లక్ష్యంతో ఏర్పరిచిన కార్యక్రమం.ఇది సమాజంలో టీబీని నిర్మూలించడానికి బలమైన ప్రభుత్వ విధానాలు, సమాజ భాగస్వామ్యం,మెరుగైన వైద్య చికిత్సలను ఉపయోగించడం లక్ష్యంగా పెట్టుకుంది అని తెలిపారు,ఈ.కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, మండల వైద్యాధికారి డాక్టర్ పి.లవకుమార్, సూపర్వైజర్ శ్రీనివాస్, మనోరమ,ఏఎన్ఎం బుచ్చమ్మ, విజయలక్ష్మి (ఎస్ టి ఎల్ ఎస్) మన్మోహన్, హెల్త్ అసిస్టెంట్ శీను,ఆశాలు విజయ,లక్ష్మి ,ఎస్ లక్ష్మి ,రాజేశ్వర్ లు పాల్గొనడం జరిగింది.

## నిరుపేద విద్యార్థినికి చేయూత



ధర్మపురి, ప్రభాతవార్త:

ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నిరుపేద విద్యార్థినికి ఉన్నత చదువుల కోసం ధర్మపురికి చెందిన ఎన్నారైలు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. వివరాలు ఇలా ఉన్నాయి. బీర్పూర్ గ్రామానికి చెందిన గుండా నందిని అనే విద్యార్థిని బాసరలో త్రిబుల్ ఐటీ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. సదరు విద్యార్థినికి తల్లిదండ్రులు లేకపోవడంతో చదువు ఖర్చులు భరంగా మారాయి. దాంతో చదువుల కోసం సాయం అందించాలని ధర్మపురికి చెందిన స్టూడెంట్ అడాప్షన్ ప్రోగ్రాం కన్వీనర్ గొల్లపల్లి గణేష్ ను సంప్రదించింది. స్పందించిన గణేష్ అమెరికాలో ఉద్యోగం చేస్తున్న ధర్మపురికి చెందిన కొరిడె సాయి, కొరిడె ఈశ్వర్ లను ఫోన్ ద్వారా సంప్రదించి సాయం అందించాలని కోరాడు. నందిని చదువు పూర్తి అయ్యేవరకు 5 ఏళ్లపాటు ఏడాదికి రూ.15 వేలు ఫీజు చెల్లించడానికి ముందుకు వచ్చారు. ప్రస్తుత సంవత్సరం కోసం రూ.15 వేలు పంపించగా,వాటిని ఎంఈఓ సీతాలక్ష్మి చేతుల మీదుగా పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపా

# రాబోవు రోజుల్లో మాధకద్రవ్యాలను నిర్మూలించేది నేటి తరం విద్యార్థులే

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
- జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని ఒక మంచి ఉదేశ్యంతో జిల్లా లో ఉన్న విద్యా సంస్థలలో ఉన్న విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుంది అందులో బాగంగా ఈరోజు స్థానిక జిల్లా కేంద్రంలో గల మానస స్కూల్ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు ముఖ్య అతిదిగా పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,రాబోవు రోజుల్లో మాధకద్రవ్యాలను నిర్మూలించేది నేటి తరం విద్యార్థులే అని అన్నారు. విద్యార్థుల దృష్టి తమ కెరీర్ మీద మాత్రమే ఉండాలని,నిషేధిత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని ఎస్పీ గారు సూచించారు.డ్రగ్స్ వాడడం అనేది వారి శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని అనేక విధాలుగా పాడుచేస్తుందని ప్రతి ఒక్కరికి గుర్తు చేశారు.మాదక ద్రవ్యాల బారిన పడుతున్న యువతను కాపాడేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నరు. మత్తుకు బానిస అవడానికీ అనేక కారణాలు ఉన్నాయి. అధిక ఒత్తిడి నియంత్రణ కోసం మత్తు పదార్థాలను తీసుకోవద్దు అని, సన్నిహితుల ఒత్తిడితో చెడు మార్గాల వైపు అడుగు వెయ్యరాదు అన్నరు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్‌గా సహకరించాలని పెర్కొన్నారు. ఈరోజు ఇక్కడ తెలుసుకున్న విషయాలను స్నేహితులకు, బంధువులకు తెలియజేసి డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు.అదేవిధంగా ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు. అననంతరం మాదాక ద్రవ్యల వినియోగం వల్ల కలిగే అనర్థలపై విద్యార్థులను ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. మేము డ్రగ్స్ తీసుకోము,బంధుమిత్రులు ,చుట్టు పక్కల వారు ,స్నేహితులు మాధక ద్రవ్యాలకు అలవాటు పడకుండా వారిని చూసు కునే బాధ్యత మాదే అని డ్రగ్స్ వల్ల కలిగే అనార్థాల గురించి వారికి వివరిస్తాం ఖిఖి అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ యొక్క కార్యక్రమం లో డిఎస్పి రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేశం మరియు డైరెక్టర్ శ్రీధర్ రావు,స్కూల్ ప్రిన్సిపల్ రజిత, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి నియోజక వర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు
- రూ.69 లక్షల పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి నియోజక వర్గ అభివృద్ధే లక్ష ్యంగా ముందుకు సాగుతున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వల, పెద్ద బొంకూరు, దస్తగిరిపల్లి గ్రామాల్లో సోమవారం రూ.69 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణాల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలు, రాజకీయాలకతీతంగా పేదల సంక్షేమం కోసం కృషి చేస్తానని, బిఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్స రాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష ్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్స రాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. కక్ష సాధింపు చర్యలకు మన ప్రజా ప్రభుత్వం దూరంగా ఉంటుందని అన్నారు. గత రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులెన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ. 38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని అన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ జడ్పిటిసి బండారి రామ్మూర్తి, దండనవేణి రాజేందర్, కలవేన మహేందర్, కారెంగుల రమేష్, ఆర్కూటి సంతోష్ యాదవ్, పెగడ రమేష్, సరోత్తం రెడ్డి, మిట్టపల్లి శ్రీకాంత్, మిట్టపల్లి కనకయ్య, శ్రీనివాస్ రెడ్డి, కట్కూరి సుధాకర్ రెడ్డి, డా. రమేష్, చెవుల తిరుపతి, సలేంద్ర రాజయ్య, ఉప్పు కొమురయ్య, వినోద్ తదితరులున్నారు.

# కలెక్టర్ సారు జర చూడండి

- ప్రమాదకరమైన లో లెవెల్ బ్రిడ్జి
- భయాం దోళనలో వాహనదారులు

ప్రభాతవార్త కోనరావుపేట:

కలెక్టర్ సారు ప్రమాదం జరుగకా ముందే లో లెవెల్ బ్రిడ్జిని మరమ్మత్తు చేయించండి అని మండల ప్రజలు కోరారు కొనరావుపేట మండల కేంద్ర ప్రధాన రోడ్డులో ఉన్న లో లెవెల్ బ్రిడ్జి వాహనదారులకు ఇబ్బందిగా మారింది నిత్యం మండల కేంద్రానికి వచ్చే ప్రతి వాహనం ఈ బ్రిడ్జి పై నుండి వెళ్లాలి కానీ వెళ్లాలంటే వాహనదారులు భయంతో వెళ్తున్నారు మల్కపేట రిజర్వాయర్ లీకేజ్ నీళ్లు ఈ బ్రిడ్జి పైనుండే వెళ్తాయి ఈ నీళ్లు నిత్యం బ్రిడ్జిపై నుండి వెళ్లడంతో పైపులు పగిలి బ్రిడ్జి కి గుంతలు పడి ప్రమాదకరంగా మారింది ప్రభుత్వం వెంటనే మరమ్మత్తు చేపించాలని త్వరలోనే నూతన హైవే బ్రిడ్జి కి నిధులు మంజూరు చేయాలని మండల ప్రజలుకోరుతున్నారు.



# అర్హుడైన ప్రతి పేదవాడికి ఇందిరిమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత నాది..

సిఎంఆర్ఎఫ్ చెక్కులపంపిణీలో..ఒడితల ప్రణవ్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతున్నదని, ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలన్నింటికి కట్టుబడి మాట తప్పకుండా, మడమ తిప్పకుండా ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న పథకాల అమలు జరుగుతున్నదని, అందులో భాగంగానే హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ ఐదు మండలాల పరిధిలోని 198మంది అప్పులు చేసి, కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకున్నవారికి 75లక్షల 67వేల రూపాయల విలువ చేసే చెక్కులను మీ అందరికి పంపిణీ చేయడం సంతోషకమరమని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. సోమవారం హుజురాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐదు మండలాల నుండి ఆశేశంగా తరలివచ్చిన సిఎంఆర్ఎఫ్ చెక్కుల లబ్దిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హజరైయ్యారు. కరీంనగర్ పాత జిల్లాకు చెందిన మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారయణల సహాకారంతో సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించడం జరిగిందని, ప్రజల పక్షాన వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రణవ్ వెల్లడించారు. హుజురాబాద్ నియోజకవర్గానికి మొదటి విడుత కింద 3500మంది సొంత స్థలాలు కల్గి ఉండి, ఇళ్లు కట్టుకునేవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని, రానీ వారు ప్రభుత్వంపై అపోహాలు, అనుమానాలు పెంచుకోవద్దని, రానున్న రెండు, మూడు నెలల్లో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు తీసుకువచ్చి ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటున్నట్లు కాంగ్రెస్ నేత ప్రణవ్ ఐదు మండలాల ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పౌరసరఫరా శాఖలో రేషన్ బియ్యం తీసుకుంటున్న కొంతమంది ప్రజలు దోడ్డు బియ్యం తీనలేక పక్కదారి పట్టిస్తుండడంతో, మరింత ఖర్చుకైన వెనుకడా కుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని అమలు చేసిందని, ఇప్పుడు ప్రజలు మూడు పూటల సన్నబియ్యం తినడం సంతోషంగా ఉందని, ఇక బియ్యం పక్కదారి పట్టకుండా దళారుల దారులు మూసిపోయాయని ప్రణవ్ అన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదని, ఇదిచేతల ప్రభుత్వమని, ప్రజలు ఆలోచన చేయాలన్నారు. పేదలందరికి రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ప్రతియేట ఖరీఫ్, రబీ సీజన్‌లో రెండు గుంటలు మొదలుకుని, ఎన్ని ఎకరాలు ఉన్న ఎకరానికి 12000 చొప్పున రైతుల ఖాతాలలో రోజు వేస్తున్నదని, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నదని, ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ 5లక్షలు ఉన్న పథకాన్ని 10లక్షల వరకు పెంచిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని ప్రణవ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గూడురి రాజేశ్వరి స్వామిరెడ్డి, తౌటం ఝాన్సీరాణి రవీందర్, పుల్లూరి స్వప్న సదానందం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్ర సతీష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి రమేష్, దేశిని కోటి, పొనగంటి మల్లయ్య, పెద్ది కుమార్, పర్శురాం, కొల్గూరి కిరణ్, సొల్లు బాబు, తోట స్వప్న, పుల్ల రాధ, పిడుగు భాగ్య, పూదరి రేణుక శివకుమార్, పాతకాల అనిల్, పర్లపల్లి నాగరాజు, బుడిగ శ్రీకాంత్, పొనగంటి సారంగంలతో పాటు వందలాది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

# వీర్నపల్లి మండలంలో డా,,శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

వీర్నపల్లి ప్రభాత వార్త:

భారతీయ జనతా పార్టీ కేంద్ర రాష్ట్ర అధిష్టానం ఆదేశాల మేరకు సోమవారం రోజు భారతీయ జనతా పార్టీ వీర్నపల్లి మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు లక్ పతి నాయక్ అధ్యక్షతన డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి స్మృతి దివస్ కార్యక్రమం మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది అలాగే వారి జ్ఞాపకార్థంగా మొక్కలు నాటడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, ఉపాధ్యక్షులు లాకవత్ రాజు, మాడుగుల లింబాద్రి, బూత్ అధ్యక్షులు బానోత్ తిరుపతి నాయక్,భుక్య గజన్ నాయక్,అజ్మీర తిరుపతి నాయక్, తదితరులు పాల్గొన్నారు

## శ్యామ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



జనసంఘ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీకి సోమవారం ఘనంగా నివాళులర్పించారు. స్మృతి దివాస్ పురస్కరించుకొని గంభీరావుపేట మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ముఖర్జీ చేసిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పత్తి స్వామి రాజ్, గుర్రం నాగరాజుగౌడ్, నర్సింలు, డాక్టర్ సత్యనారాయణ, దేవేందర్ యాదవ్, స్వామి, నర్సింలు, శ్రీనివాస్ చారి, నరేష్, సతీష్, శంకర్, రాజిరెడ్డి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్యామ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



జనసంఘ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీకి సోమవారం ఘనంగా నివాళులర్పించారు.స్మృతి దివాస్ పురస్కరించుకొని తంగళ్ళపల్లి మండల బిజెపి అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖర్జీ చేసిన సేవలు బిజెపి నేతలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో జంగం కిషన్,బకోశెట్టి రాజు,కోన్నీ వినయ్ యాదవ్,పోకల శ్రీనివాస్,బోల్గాం భాస్కర్,ఇటిక్యాల మహేందర్,సామల బాలకిషన్,కర్నె గణేష్,కట్కం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ సుదీర్ఘ పోరాటంపై ప్రజలకు కృతజ్ఞత

వీర్నపల్లి ప్రభాత వార్త: రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల నియోజకవర్గం వీర్నపల్లి మండలం కేంద్రంలో సోమవారం రోజు ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం అధ్యక్షులు గద్దరాశి భగవంతం మాదిగ అధ్యక్షతన జరిగింది గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తేది 07 జూలై 2025 గ్రామ గ్రామాన ఎమ్మార్పిఎస్ జెండా ఎగురుతూ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం 31వ సంవత్సరన ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణ ఒక పండుగ వాతావరణంగా జరపాలని చెప్పి గ్రామంలో ఉన్న అన్ని కుల సంఘాల పెద్దలను రాజకీయ నాయకులను మహిళా సంఘాలను పిలిపించి 30 ఏళ్లలో సమాజంలో ఎంఆర్పిఎస్ వృద్ధులకు వితంతులకు పెన్షన్ పెంచడంలో ఆరోగ్యశ్రీ కోసం పోరాటం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కాపాడడం కోసం ఎస్సీ ఎస్టీల ప్రమోషన్ లో రిజర్వేషన్ సాధించడం టెల్లరేషన్ కార్డు బియ్యం నాలుగు నుంచి ఆరు కిలోలు పెంపు ఈ రాష్ట్రంలో మహిళలపై హత్యలు అత్యాచారం జరుగుతుంటే వాటికి ఫాస్ట్ కోర్టు ఏర్పాటు చేయించడం నాయకులు కానాపురం లక్ష్మణ్ మాదిగ,మంగలి చంద్రమోళి మాదిగ, రాజశేఖర్ మాదిగ, దుర్గయ్య మాదిగ, ఎం రాజయ్య మాదిగ,గంగారం మాదిగ,కృష్ణా మాదిగ తదితరులు

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కి నివాళులు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు.బస్ స్టాండ్ ఆవరణలో అధ్యక్షుడు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ముఖర్జీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ 370 ఆర్టికల్ కు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.అప్పటి ప్రధాని నెహ్రూ విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేశారన్నారు.దేశం కోసం ఉద్యమిస్తూ కాశ్మీర్లో అరెస్ట్ అయిన క్రమంలో 1953 జూన్ 23 న బలిదానమైనారని పేర్కొన్నారు.వారి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని నడవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్,రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, మాజీ అసెంబ్లీ



కోకన్వీనర్ బత్తిని స్వామి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి తిప్పారపు,శ్రావణ్ బూత్ అధ్యక్షులు పిల్లి గోపాల్, క్రియాశీల సభ్యులు పినికాసి అనిల్,లంకోజు చంద్రం, బూత్ కమిటీ సభ్యులు తిరుపతి పాల్గొన్నారు.

# ప్రజావాణితో సమస్యల పరిష్కారం

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త



ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా 261 అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలిదం.

## ..భావితరాలకు మంచి భవిష్యత్తుని అందిద్దాం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

మాదకద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా అవగాహన వారోత్సవాల సందర్భంగా డ్రగ్‌రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ బి గితే మహేష్ అన్నారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు సోమవారం ప్రజలు,యువత విద్యార్థులతో కలిసి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు 2కే రన్ నీ జిల్లా ఎస్పీ బి గితే మహేష్ జెండా ఊపి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్తు అందిద్దామని పిలుపునిచ్చారు. యువత గంజాయి లాంటి మత్తుపదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు నడుచుకోవాలని తెలిపారు.ప్రతి విద్యార్థి,యువత యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారి మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు.సమాజంలో మాదక ద్రవ్యాలు సమూలంగా నిర్మూలించటలో యువత,ప్రజలు పోలీసువారికి సహకరించుటలో కీలక పాత్ర పోషించాలని కోరారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా అవగహన వారోత్సవాలలో భాగంగా జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై పెద్దఎత్తున కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుతానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ లు మొగిలి, నాగేశ్వరరావు, ,మధుకర్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ రవి,ఆర్.ఐ లు మధుకర్, రమేష్, ఎస్.ఐ లు కిరణ్ కుమార్, రామ్మోహన్, శ్రీకాంత్, లక్ష్మణ్, శ్రీనివాస్, ఆర్.ఎస్.ఐ రాజు, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రజలు పాల్గొన్నారు.




# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 36 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ మహేష్ స్వీకరించారు. అనంతరం ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# ఆర్ ఐ తీరుపై కలెక్టర్ కు ఫిర్యాదు

గంభీరావుపేట, ప్రభాతవార్త

;గంభీరావుపేట మండల రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్ఐ గోపికృష్ణ పనితీరుపై మాజీ మండల బిజెపి అధ్యక్షులు గంట అశోక్ సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. విద్యార్థులు, ప్రజలకు సంబంధించి కుల ఆదాయ నివాస ధ్రువీకరణ పత్రాల కొరకై కార్యాలయానికి వెళ్లగా విద్యార్థులు ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ ఇబ్బందుల కు గురి చేస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు. ఆర్ఐ పై తగిన విచారణ జరిపి అతని స్థానంలో వేరొక ఆర్ఐ ని నియమించాలని కలెక్టర్ కు చేసిన ఫిర్యాదు లో విజ్ఞప్తి చేశారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

